Vol. I

No. 3

30th January, 1975.
(Thursday),
10 Magh, 1896 S. E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. .. | 139 |
| Written Answers to Questions. .. | 169 |
| Papers laid on the Table | |
| Annual Report of the A. P. Housing Board for 1973-74 . | 192 |
| Notification re: The posts of Secretaries, Zilla Parishads and Block Development Officers. .. | 192 |
| Rules framed under Sec. 217 (5) of the A. P. Gram Panchaya Act, 1964. .. | 194 |
| Rules framed under Sec. 70 of the A. P. Gram Panchayat Act, 1964. . | 195 |
| Government Bills : | |
| The A. P. Municipalities (Amendment) Bill, 1975—(Introduced) . | 196 |
| The A. P. Municipalities (Second Amendment) Bill, 1975 (Introduced). .. | 196 |
| Business of the House, . | 197 |
| Motion of Thanks on the Address by the Governor. (Discussion—Contd.) .. | 203 |
| Statement by the Minister for Revenue: | |
| re: Strike by Village Officers. .. | 223 |
| Motion of Thanks on the Address by the Governor. (Discussion—Contd.) .. | 237 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri R. Dasaratharami Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL.B.

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Third day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 30th January, 1975.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker Sri R Dasaratharami Reddy in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### LOANS FLOATED BY THE GOVERNMENT OF ANDHRA PRADESH DURING 1974-75

11—

* 5587 Q — Sri Nallapareddi Sreenivasul Reddy (Gudur) — Will the Minister for Finance be pleased to state .

(a) whether it is a fact that the Government of Andhra Pradesh have floated state loan twice in 1974-75, and

(b) if so, the reasons for floating the state loan for the second time in the same year ?

*The Minister for Finance (Sri Pidatala Ranga Rebdy) —(a) Yes, Sir.

(b) The State Government have floated the Public Loan in two instalments in 1974-75 on the advice given by the Reserve Bank of India taking into account the money market conditions in the Country.

శ్రీ డి వెంకటేశం (కుప్పం) —చలి చాలా ఎక్కువగా వుంది కనుక సమావేశాలు ఒక అర్ధగంట తరువాత, అనగా 9 గంటలనుంచి పెడితే బాగుంటుంది

శ్రీ పి. జనార్దనరెడ్డి ·—ఆ సూచనను నేను బలపరుస్తున్నాను

శ్రీ సి వి కె. రావు —లేకపోతే కోరం కూడా కష్టం అవుతుంది

---

*An asterisk before the name indicates confirmation by the Member

Mr. Speaker.—In that case the meeting would go upto 2-00 O'clock. Any how, I will consult the Leader of the House, and give my opinion

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ ఋణాన్ని ఏ ఏ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు?

*శ్రీ పి రంగారెడ్డి :— ప్లాన్ రిసోర్సెస్ కొరకు సాధారణంగా ఋణం తీసుకుంటూంటాము ఇదివరకు తీసుకున్న అప్పు చెల్లించడం కోసం కూడా అవసరమైతే అప్పు తీసుకుంటాము. ఏ సంవత్సరంలో ఎంత లోన్ ఫ్లోట్ చేయవచ్చుననేది రిజర్వు బ్యాంకు వారితో సంప్రదించి వారి అంగీకారాన్ని పొందిన తరువాత చేయడం జరుగుతూంటుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— దూరదృష్టితో ఇటువంటి లోన్‌ను ఒకేసారి తీసుకుంటే బాగుంటుందేమో రాష్ట్రప్రభుత్వం తన అవసరాలదృష్ట్యా తనకు ఎంత లోన్ కావాలో తానే నిర్ణయం చేసుకోవాలి కాని రిజర్వు బ్యాంకు ఆదేశించడం ఏమిటి ?

*శ్రీ పి. రంగారెడ్డి :— సంవత్సరంలో రెండుసార్లుగా ఎందుకు అని అంటున్నారా ? అటువంటిదేమీలేదు గతంలో ఉండే సాంప్రదాయం ప్రకారం ఒకేపర్యాయం తీసుకోడం ఉండేది ఈ పర్యాయం మాత్రం దేశంలో వున్న పరిస్థితులు, బ్యాంకులలో ఉన్న డిపాజిట్లు చూసి రిజర్వు బ్యాంకు రెండు సార్లు తీసుకుంటే ఉచితంగా ఉంటుందని అభిప్రాయం మన రాష్ట్రానికే కాక ఇతర రాష్ట్రాలకు కూడా ఇచ్చిన మీదట అగస్టులో ఒకసారి సెప్టెంబరు మరొక సారి తీసుకోడం జరిగింది. చాలా దూరదృష్టి పెట్టుకునే ఇవన్నీ చేస్తుంటాము

శ్రీ ఎమ్ ఓంకార్ (నరసంపేట) :— రిజర్వు బ్యాంకు చెప్పిన మార్కెటు కండిషన్స్ ఏమిటో సెలవిస్తారా ?

*శ్రీ పి రంగారెడ్డి :— మార్కెటు కండిషన్స్ అంటూ ఏమీ లేవు ఈ సంవత్సరం ఇదివరకు సంవత్సరాల కంటె అధికంగా తీసుకోవలసి వచ్చింది. దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి 238 కోట్ల వరకు అప్పు తీసుకోవలసివచ్చింది. ఇదివరకు ఇంత పెద్ద మొత్తం అవసరం ఎప్పుడూ రాలేదు. మార్కెటు కండిషన్స్ అంటే మనీ మార్కెటు విషయం, బ్యాంకులలో డిపాజిట్లు ఏవిధంగా ఉన్నాయి ఇటువంటి పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని రిజర్వు బ్యాంకు పరిశీలిస్తూంటుంది. ఒకే పర్యాయం ఫ్లోట్ చేస్తే ఇబ్బంది కలుగుతుందనే అభిప్రాయంతో రెండుసార్లు తీసుకోవాలని సలహా ఇచ్చారు ఆ ప్రకారం చేసాం

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— అవసరాన్ని బట్టి లోన్ తీసుకోవలసి ఉంటుంది. ఆ విషయం ప్రభుత్వం రిజర్వు బ్యాంకుకు ఎందుకు చెప్పడానికి పూనుకోలేదు ? మొత్తం ఎంత డబ్బు రెండు దఫాలుగా తీసుకున్నారు ? దానితో సరిపోయిందా ?

*శ్రీ పి రంగారెడ్డి :— మన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని మొత్తం ఎంత కావాలో చెప్పాం మాచర్చల ద్వారా అంగీకారానికి వచ్చింది 28 కోట్లు

కావాలని అన్నాము దానిని ఒకే పర్యాయం తీసుకునే బదులు రెండు పర్యాయాలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. మొదటి సారి అగస్టు 1974 లో 16 25 కోట్లు, తరువాత సెప్టెంబరు 1974 లో 12 275 కోట్లు ఫ్లోట్ చేశాము. లోన్ ఫ్లోట్ చేసేటప్పుడు 10 శాతం అధికంగా వస్తే తీసుకోవచ్చునని సాంప్రదాయం ఒకటి ఉంది. ఆ విధంగా తీసుకుంటే మొత్తం 29 కోట్లకు బదులుగా 31 77 కోట్లు వచ్చింది

శ్రీ ఎ శ్రీరాములు (ఏలూరు) —మంత్రిగారు చాలా దూరదృష్టితో చేసాం అంటున్నారు. అసలు దృష్టి లోపం ఉందని నా అభిప్రాయం ఫైనాన్సియల్ ప్లానింగ్ అంటూ ప్రభుత్వానికి ఉన్నదా ? 1974-75 సంవత్సరానికి ఎంత లోటు వచ్చింది ? దానిని పూర్తిచేసుకోడానికి ఇతర పద్ధతులు ఏమి అవలంభించారు ? లోన్ ఫ్లోట్ చేసేటప్పుడు ఈ విషయాలు పరిశీలించారా ?

*శ్రీ పి. రంగారెడ్డి —దృష్టిలోపం ఉంటే అందరిలో ఉంది. బహుశా దేశంలో ఉంది. అది ప్రశ్న కాదు గౌరవసభ్యులు వేసిన ప్రశ్నకు జవాబు చెప్పాలంటే గతంలోని ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, మన దేశంలోనే కాక ఇతర దేశంలోని ఇన్‌ఫ్లేషన్ పరిస్థితులు అంతా చర్చ చేయవలసి ఉంటుంది ఈ ప్రశ్నలో అది కష్టం. మనం చర్చ చేయబోతున్నాం కనుక అ సందర్భంలో ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి జనార్దనరెడ్డి (కమలాపూర్) —బ్యాంకులలో మనకు రుణం ఇచ్చిన వారికి ఏమి ఫెసిలిటీలు ఇచ్చారు ? వడ్డీ రేటు ఎంత ? ప్రభుత్వం బ్యాంకులలో లోన్సు ఫ్రీజ్ చేసారు. ఆర్థిక మాంద్యం ఎక్కువైనది. డబ్బు తక్కువ ఖర్చు చేయాలని ఫ్రీజ్ చేసారు అటువ టప్పుడు ప్రభుత్వమే రుణం తీసుకోడంలో అర్థం ఏమి ఉంది ? అది సమంజసమేనా ?

*శ్రీ పి. రంగారెడ్డి —లోన్సు ఫ్రీజ్ చేయడంతో ఈ ప్రభుత్వానికి సంబంధం లేదు. తమకు తెలిసిన విషయమే మేము తీసుకున్నదానికి 6 1/4 శాతం వడ్డీ చెల్లిస్తాం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి · —ఈ సంవత్సరం అనుకోకుండా రైతుల నుంచి వారికి ఇచ్చిన రుణం 44 కోట్లు వసూలు చేసుకున్నారు అది కాక ఇంకా అప్పు అవసరమైనదా ? ఈ విధంగా అప్పులు చేసుకుంటూ పోతే వడ్డీలు క్రింద చెల్లించడం ఎంత కష్టం అవుతుంతో ఆలోచించారా ?

*శ్రీ పి రంగారెడ్డి —ప్రజల కోరికలు మన్నించడానికి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి తప్పనిసరిగా అప్పు అవసరం అవుతూంది. చెల్లించడానికి స్థోమతు పెంచుకోవాలి ఆ విధంగానే చేస్తున్నాము. రావలసిన అప్పులు వసూలు చేసుకున్నప్పటికి ప్లాన్ గాప్ పూర్తి చేసుకోడానికి వనరులు చూపించాలి. అందుకు అప్పులు తీసుకోవడం అవసరం అవుతుంది,

శ్రీ సి. వి. కె. రావు :—ప్రజల కోరికలు మన్నించడానికి ప్రజలను అప్పుల పాలు చేస్తున్నాం అంటున్నారు ప్రజలు ఇచ్చే డబ్బు ఖర్చు చేస్తున్నారు.

పన్నులు వేసి ప్రజలను బాధిస్తున్నారు. ప్రజల కోరికలు మన్నించడానికే ప్రభుత్వం ఇది అంతా చేస్తున్నది అంటే ప్రభుత్వం కొంచెం సిగ్గు పడితే మంచిది అనుకుంటాను.

*శ్రీ పి. రంగారెడ్డి :—ప్రభుత్వం సిగ్గుపడవలసిన అవసరంలేదు. మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆశించినంత చేయలేకపోయినా చేసినంత వరకు గర్వపడుతున్నాం ప్రజలు హర్షిస్తున్నారు కూడా.

8-40 a m శ్రీ ఎం ఓంకార్ :—రిజర్వు బ్యాంకి వారు తెలిపిన మానిటరీ కండిషన్సు ఆర్థిక మాంద్యాన్ని సూచించడం లేదా ? వసూలు చేసినటువంటి అప్పులు నేరుగా మీరు యింత యివ్వండని రైతులనుంచి గాని డబ్బున్నవారినుంచి గాని తీసుకోవడం కాకుండా నగదు యివ్వకుండా కేవలం బ్యాంకులు యిచ్చే రేటుకి మార్జిను నూటికి 5 రూపాయలు చొప్పున ఎన్ని 5 రూపాయలిస్తే అన్ని వందలు యిచ్చినట్లు డిపార్టుమెంటు ద్వారా వసూలు చేయడం జరుగుతున్నది అనేది వాస్తవంకాదా ?

Mr. Speaker :—That has nothing to do with this question.

శ్రీ ఎం ఓంకార్ :—16 కోట్లు వసూలు చేయాలన్నారు. ఒక్కొక్క డిపార్టుమెంటుని యిన్ని కోట్లు వసూలు చేయాలని చెప్పారు. 5 రూపాయలు యిస్తే వంద యిచ్చినట్లన్నారు ప్రయివేటు బ్యాంకులు యిస్తున్నారు. రైతు పేరు మీద కన్‌వర్టు చేస్తున్నారు. రైతుకి 5 రూపాయలు వచ్చేదిలేదు ఆ దృష్ట్యా ఈ పద్ధతి మంచిది కాదని అనేకసార్లు చెప్పడం జరిగింది. దానిని సవరించ డానికి ఏమి ప్రయత్నం చేశారు ?

*శ్రీ పి. రంగారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు తమరు చెప్పినట్లు ఈ ప్రశ్నకు నేరుగా సంబంధంలేదు అయినప్పటికి అటువంటి పద్ధతులు జరుగుతున్నవనేది ఈ సభాముఖంగా ప్రస్తావన చేయడం జరిగింది. అటువంటివి జరుగకూడదని అధికారులకు సూచనలు కూడా చేయడం జరిగింది ఇప్పుడు అటువంటివి ఏమీ జరగడం లేదు. కాని యిష్యూ ప్రయిస్ 99 ఉంటే 100 రూపాయలకు బాండు యివ్వడం జరుగుతున్నది ఎక్కువగా వచ్చే లోను ప్రజల దగ్గర నుంచి కంటె యినిస్టిట్యూషనల్ ఫైనాన్స్, బ్యాంక్సు యినిస్టిట్యూషన్సు నుంచి వస్తుంది. అయినప్పటికి గౌరవ సభ్యులు చెప్పినవి జరిగి ఉంటే జరుగకూడదని యిదివరకే చెప్పడం అయినది. మళ్ళీ కావాలంటే సూచనలు చేస్తాము

శ్రీ పి. పుల్లారెడ్డి (గద్వాల్) :—అధ్యక్షా, ఈ డబ్బు కేవలం అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టబడినదా లేక వేరే కార్యక్రమాలకు ఖర్చుపెట్టబడినదా?

*శ్రీ పి. రంగారెడ్డి : —అధ్యక్షా, నేను మనవి చేశాను. 29 కోట్లు లోను ఫ్లోటు చేశాము. దీనిని యిదివరకు తీసుకున్నటువంటి అప్పును 1974 డెవలప్‌మెంటు లోను అనేటటువంటిది యిచ్చినటువంటివారికి 27-8-74 తేదికి చెల్లించవలసినదిగా ఉంటుంది. దాని కొఱకు 11 కోట్లులోను యిందులో చేర్చినాము ఇది కాకుండా పాతబాకీ హైదరాబాదులోన్సు అనేటటువంటిది 6.49 కోట్లు ఉంది. దానిని తీర్చడానికి దీనిలో చేర్చినాము. ప్లాన్ రిసోర్సెస్ 12 51 కోట్లు మొత్తం 25 కోట్లు

లోను ఫ్లోటు చేసినాము. 10% అదనంగా తీసుకోనడానికి అవకాశం ఉంది. 31 77 కోట్లు వచ్చింది

## APPOINTMENT OF GENERAL MANAGER TO INDO-NIPPON COMPANY

12—

+4797 (S) Q .— Sarvasri P Sreeramamurthy (Nagarikatakam) Ch Parsuram Naidu (Parvathipuram) and Nallapareddi Sreenivasul Reddy - Will the Minister for Industries be pleased to state

(a) whether there is a whole time Managing Director for the Indo Nippon Pricison Bearings Ltd Company and what are his functions,

(b) whether the company has advertised calling for applications for the post of General Manager and what is the distinction between the two posts and their functions, and

(c) does the work and income of the company justify this additional Post and what is the income of the company and its profits, if any, during the last three years?

*The Minister for Industries (Sri P Basi Reddy) .—(a) Yes Sir.

The Managing Director has overall responsibility for production, Sales, Financial and personal activities of the Company and controls and coordinate the activities of General Manager, Financial Controller, Marketing Manager and Personal Manager etc. He is also Directer of the Board of Director of the Company.

(b) Yes Sir, The General Manager is the Chief Works Executive and is responsible for the entire production activities including-expansion Programme. He will coordinate and control the activities of the Managers or production, planning and control, Meterial Manangement quality control, Reserch and Development, Designs, Factory Administration etc.

(c) The post of General Manager was in existence from the beginning as a works Manager and from 1973 as General Manager and not an additional Post This is one of the post existing in most of the Engineering industries in Public and Private Sectors The income- and Profit of the Company during the last three years is as follows :

| | 1971-72 | 1972-73 | 1973-74 |
|---|---|---|---|
| | ( Rs. in lakhs ) | | |
| Income | 73 63 | 148.25 | 304 83 |
| Profit /Loss | 2 96 (+) | 9.60 (-) | 27 00 (+) (Tentative) |

Sri C V K. Rao – When such figures are given, they may be placed on the Table of the House

Mr Speaker – It is not very difficult for a man of your experience.

Sri C V K Rao – That is not question, Sir. It is the practice in every House that where they give certain data a paper is placed to facilitate members. Otherwise, how can we put the supplementaries?

Mr Speaker – It is not very difficult.

Sri C V.K Rao - The Minister would be too glad to do so by your direction

Mr. Speaker –If a majority of the Members feels such a difficulty I can do so But if a member feels it is not necessary

Sri C.V K Rao –I am speaking out for some Members.

Mr Speaker –It is all right

శ్రీ సి. హెచ్. పరశురాం నాయుడు — అధ్యక్షా దీని మీద మొత్తం పెట్టుబడి ఎంత? పెట్టుబడి మీద ఎంత లాభం వస్తున్నది? కొన్ని సంవత్సరాలు నష్టం వచ్చినట్లుగా కనిపిస్తున్నది. అటువంటప్పుడు స్టాఫ్‌ను పెంచడం సందర్భమా?

శ్రీ పి బసిరెడ్డి .—పెట్టుబడి యింతకుముందు దాదాపు 3 కోట్లు. తరువాత యిప్పుడు ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రామ్ క్రింద 3,37,00,000 రూపాయలు ఇంత త్వరగా లాభాలు సంపాదించిన పబ్లికు అండర్ టేకింగ్ ఏదీ లేదు The gestation period has been the shortest.

శ్రీ సిహెచ్ పరశురాంనాయుడు ·—పెట్టుబడి మీద పర్సంటేజ్ ఆఫ్ యింటరెస్టు ఎంత వచ్చింది 5 కోట్లు యిన్వెస్టు మెంటు

శ్రీ పి. బసిరెడ్డి :—కాదు 3 కోట్లు

శ్రీ సిహెచ్. పరశురాంనాయుడు ·—ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాంతో కలిపి 5 కోట్లు అయినవి కదా? ఎంత రేట్ ఆఫ్ యింటరెస్టు వచ్చింది ?

**Sri P. Basi Reddy ·—During 1973-74, they have made a profit of Rs. 27 lakhs. The accumulated losses are of the order of Rs· 39 lakhs. So, this year the Company hopes to make a profit of not less than Rs.50 lakhs.**

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి --అధ్యక్షా 1973 లో వర్క్సు మానేజరు పోస్టును జనరల్ మానేజరు పోస్టుగా కన్‌వర్టు చేసినట్లు చెప్పివారు. నాజూకైన పదం కొఅకు కన్‌వర్టుచేసినారా లేక మానిటరీ బెనిఫిట్ ఏమైనా యిచ్చినారా? ఈ ప్రతిపాదన కంపెనీనుంచి వచ్చినదా లేక ప్రభుత్వమే నిర్ణయం చేసినదా? ఒక సంవత్సరం లాభం అంటున్నారు ఒక సంవత్సరం నష్టం అంటున్నారు. నష్టాలకు కారణాలు ఏమిటి?

Sri P Basi Reddy -After all, this Unit went in to production in August 1970 The gestation period is only four years Even in the 4th year the Company has made a profit of Rs 27 lakhs It is very unusual for a Unit of that size to make profit in the 4th year వర్క్సు మానేజరు పోస్టు యింతకుముందు ఉండేది అతనికి ఎమాల్యుమెంట్సు రు 2,500 లు ఇప్పుడు జనరల్ మానేజరు అన్నప్పటికి అంతే ఎక్కువ ఏమీ లేదు. The duties of the General Manager have been increased whereas he duties of the Works Manager were restricted only to works and production

Sri A Sriramulu -Sir, what is the name of this Managing Director? What are the qualifications, experience and suitability for that post?

Sri P Basireddy -The name of the Managing Director is Brigadier Seshagiri He is an Engineer He was in Army and he worked as Engineer in the Army.

Sri A Sriramulu -Where was the need for this Undertaking to go in for a retired man who has exhausted himself? Is it also the process of rehabilitation?

Sri P Basireddy -The age of the retired armymen is comperatively lower than the age of the Government Servant I think, he has not exhausted himself

Sri A Sriramulu -So he has not yet exhausted?

Sri P Basireddy -He is quite fit performing his duty

శ్రీ పి పుల్లారెడ్డి —అధ్యక్షా, ఈ కంపెనీకి ఎంత మొత్తము లోను వుంది? ఆ లోను రీపే చేసిన తరువాత మంత్రిగారు చెప్పిన 27 లక్షల లాభము వచ్చినదా? లేక లోను అట్లా వుండగానే లాభము చూపిస్తున్నారా? 8-50 a m

శ్రీ పి బసిరెడ్డి —లోను వంతులలో చెల్లిస్తున్నారు. అది తీసివేస్తే 27 లక్షలు లాభము వచ్చే పరిస్థితి లేదు.

శ్రీ సి. వి. కె. రావు —ఈ కంపెనీ మొత్తము ఇన్‌కం, ఖర్చు ఎంత? పర్సంటేజి ఆఫ్ ప్రాఫిట్ ఎంత?

శ్రీ పి బసిరెడ్డి —302 లక్షల రూపాయలు ఆదాయము, లాభము 27 లక్షలు. బ్యాలన్సు ఎక్స్‌పెండీచర్.

శ్రీ పి. శ్రీరామమూర్తి — 70 లో ప్రొడక్షనులోకి వచ్చినట్లు చెబుతున్నారు 1978 వరకు జనరల్ మేనేజరు లేకుండా మేనేజింగ్ డైరెక్టరు, స్టాఫ్ తోనే మేనేజ్ చేశారు లాస్‌లో వుండగా జనరల్ మేనేజర్ పోస్టుని క్రియేట్ చేయడానికి గల కారణమేమిటి? ఇప్పుడు లాభము, నష్టము ఎంత?

శ్రీ పి. బసిరెడ్డి —సంవత్సరము సంవత్సరమునకు ప్రొడక్షను ఎక్కువవుతోంది. 1973లో ఎక్కువ అయినది. వర్క్స్ మేనేజర్ జీతము కంటె జనరల్ మేనేజర్ జీతము ఎక్కువ ఏమీలేదు. వర్క్స్ మేనేజరును తీసివేసి జనరల్ మేనేజర్‌ను వేశారు జీతము ఎక్కువ ఏమీ కాలేదు.

శ్రీ పి జనార్ధన రెడ్డి —బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎంత మంది వున్నారు? దానిలో ఐ. ఎ యస్. వారి సంఖ్య ఎంత? వారి డెయిలి సిటింగ్ ఎలవెన్సు ఎంత?

శ్రీ పి. బసిరెడ్డి :—సిటింగ్ అలవెన్సు సమాచారము లేదు, 50 రూ లు అనుకుంటాను. ఐ ఎ యస్ ఆఫీసర్స్ నంబరు నాదగ్గర లేదు. చైర్మన్ ఐ ఎ. యస్ వారు

శ్రీ పి జనార్ధనరెడ్డి ·—ఏ కంపెనీలోను ఐ ఎ. యస్. ఆఫీసర్సు ముగ్గిరి కంటె ఎక్కువ వుండకుండా చూస్తామని చెప్పిన మాటను పాటిస్తున్నారా?

శ్రీ పి బసిరెడ్డి —పాటిస్తున్నాము. Orders have been passed and they have also been implemented.

Sri A Sriramulu —Is the Chief Secretary also a Director on some of the Boards?

Sri P Basi Reddy —He was But he has required from all Govt Boards.

Sri C V K. Rao - How is it that higher executive officers are put as Directors of these Companies? What is the speciality? Does it not divert them from their normal duties and criple the work they have got to do? Is there nobody else to carry on this work?

Sri P. Basi Reddy —I think, the argument of the learned Member is right That is exactly the reason why the number on the Boards has been restricted to three.

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) —ఇంతకు ముందున్న చైర్మన్ ఎవరు? ఇప్పుడు ఎవరు చైర్మన్‌గా వున్నారు?

శ్రీ పి బసిరెడ్డి ·— పూర్వము నేను వుంటిని. ఇప్పుడు పరిశ్రమల శాఖ సెక్రటరీ చైర్మన్‌గా వున్నారు

### MISMANAGEMENT IN SANGAMESHWARA TEMPLE IN SIRLAM VILLAGE

13—

*4795 (B) Q —Sarvasri Ch Parasuram Naidu and V Narasimha Rao (Kothur):—Will the Minister for Endowments be pleased to state

(a) whether a petition was sent in 1973-74 to the Commissioner of Religious Endowments by the villagers of Sirlam of Salur taluq in Srikakulam district regarding the mis-conduct and mismanagement in the affairs of the Sangameshwara Temple of the village by the Chairman and the Board of trustees;

(b) what action was taken and what is the result?

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju) —Clause (a) Yes, Sir

Clause (b) The petition was enquired into and found that there was no mismanagement It was, however, noticed that meetings were not conducted regularly

శ్రీ సాగి సూర్య నారాయణరాజు .—ఎ. పంపించారు. ఆ అర్జీ పైన విచారణ జరుపబడినది దుర్ నిర్వహణ ఏమి లేదని కనుగొనబడినది. అయితే సమావేశాలు క్రమముగా నిర్వహించబడలేదని కనుగొనబడింది.

శ్రీ యమ్ ఓంకార్ ·—ఆ అర్జీలో వున్న అంశాలు ఏమిటి ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు —రైతు 200 రూపాయలే శిస్తు చెల్లిస్తున్నాడని, అంతకంటే శిస్తుఎక్కువ చేయలేదనివుంది రైతు నిర్ణయించబడిన శిస్తును సక్రమముగా చెల్లిస్తూ వుండుటవల్ల మేనేజింగ్ ట్రస్టీ ఆ శిస్తును పెంచక పోవడానికి గల కారణము. ఆ రైతు మున్సిఫ్ కోర్టునుంచి పెర్మనెంటు స్టే తీసు కొన్నారు అందువల్ల కదపడానికి వీలులేకపోయింది శిస్తు కట్టనపుడు తప్ప తప్పించడానికి వీలు లేదని అన్నారు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. పెర్మ నెంట్ స్టే అంటే శాశ్వతముగా స్టే అంటే ఫైనల్ డిస్పోజల్ అయ్యే వరకు కదా.

శ్రీ సాగి సూర్య నారాయణరాజు ·— తొలగించాలని పిటిషన్ పెట్టారు. శిస్తు చెల్లిస్తున్నంతకాలము తొలగించకూడదని స్టే అయినప్పటికి ట్రస్ట్ బోర్డ్ ప్రైవేటుగా ఆ రైతుతో మాట్లాడి 200 రూ. ల శిస్తును 1000 రూ లు చేశారు. దానికి డెప్యూటీ కమిషనరుగారు రికమెండ్ చేస్తే కమిషనరుగారు ఒప్పుకొన్నారు, సక్రమముగా జరుగుతున్నది.

శ్రీ యమ్ ఓంకార్ .—ఆ అర్జీలో వున్న కంప్లెయింట్స్ ఏమిటి?

శ్రీ సాగి సూర్య నారాయణరాజు .—కౌలు పబ్లిక్ ఆక్షనులో పాడలేదని, వారికి బంధువులు అని, చెట్లు, చేపలు వేలము వేయలేదని వున్నవి.

శ్రీ సి. వెంచ్ పరశురామనాయుడు: —ఎంక్వయిరీ ద్వారా తెలిసిన ఫైండిగ్స్ ఏమిటి?

శ్రీ సాగి సూర్య నారాయణరాజు :—200 రూ ల శిస్తును 1000 రూ లు వచ్చేటట్లు చేశారు చేపల పాట 2 సం. లు వరుసగా వేశారు ఆధాయము మామూలు కన్న ఎక్కువ వచ్చినది ఆ లెక్కలు మనవిచేస్తున్నారు. చింతచెట్ల నుండి 1970-71లో 30 రూపాయలు, 1973-74లో 90 రూపాయలు, చేపలు వేలం పై 1972-73 లో 50 రూపాయలు, 1973-74లో 60 రూపాయలు ఆదాయంవచ్చింది. 1972-73 లో ఫలసాయం లేనందువల్ల చెట్లు వేలం వేసివుండరని 1972-73 లో చేపలు పెరగనందువల్ల చేపలు వేలంవేసి వుండరని అసిస్టెంటు కమిషనర్ రిపోర్టు చేశారు

శ్రీ. డి. వెంకటేశం —ఆ చేపలు ఏ రకానివి ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు —అది నాకు తెలియదు వారు తిని వుంటే వారికి తెలుస్తుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—చేపలు పెరగనందువల్ల వేలం వేయలేదని చెప్పారు పెరిగినదీ, లేనిదీ పట్టుకుని చూశారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—క్రితం సంవత్సరం పిల్లలను వేయడం జరిగింది కనుక పెరగలేదు

## TRANSFER OF DISTRICT FOREST OFFICERS

14—

*4791-(Z) Q — Sri Sultan Salahuddin Owaisi (Yakutpura) — Will the Minister for Forests be pleased to state

(a) whether it is a fact that about 100 officers including district forest officers were transferred during May and June, 1974 and forced leave was given to the Chief Conservator of For sts.

(b) whether these transfers were occasioned by any complaints against these offic als, and

(c) if so, what is the nature of the complaints and the result of the enquiry, if any, conducted in the complaints?

The Minister for Forests (Sri Mohd Ibrahim Ali Ansari) — (a&b) No, Sir, There have been some normal transfers on purely administrative grounds

(c) Does not arise

Sri A. Sriramulu — Sir, the Hon Minister says in answer to (a) as No. Is it a fact that 100 officers including District Forest Officers were transferred in the normal course apart from others? The Minister should read the contents of the question and provide answers He simply says 'No'

Sri Mohd. Ibrahim Ali Ansari.—100 officers were not transferred Only 37 were transferred.

Sri M. Omkar — Is it a fact that the Chief Conservator of Forests was forced to apply for leave?

Sri Mohd. Ibrahim Ali Ansari·— No, Sir He was never forced or asked to go on leave He wanted to go on leave and he applied for leave and that was granted

Sri D. Venkatesam — How long was the Chief Conservator of Forests on leave and during his absence who was on duty during that period?

Sri Mohd Ibrahim Ali Ansari — I do not have that information, Sir.

FIXATION OF MINIMUM WAGES
TO WORKERS IN TOBACCO INDUSTRY

15—

*5361 Q —Sri M Nagi Reddy (Put by Sri M. Omkar) Will.—the Minister for Labour be pleased to state

(a) whether the Government have fixed minimum wages to the workers in Tobacco industry ,

(b) if so, whether a copy of the orders fixing the minimum wages will be placed on the Table of the House ,

(c) whether the minimum wages have been implemented ,

(d) if not, the action taken by the Government ; and

(e) whether the Government propose to revise the minimum wages in view of the raise in prices of food grains and essential commodities ?

Minister for Labour ( Sri T Anjiah) :

(a) Yes Sir,

(b) A copy of G O Ms No 215 Home ( Labour-II ) Department dated 5-2-1971 is placed on the table of the House

(c) Yes Sir.

(d) Does not arise

(e) Yes Sir

The matter is under active consideration of the Government.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE-VIDE ANSWER TO L A Q NO 5361

Published in Andhra Pradesh Gazette Part I, dated 4-3-1971 at pages 208-Notification No. 198

True copy of .

Government of Andhra Pradesh

A b s t r a c t.

MINIMUM WEGES ACT, 1948—Minimum rates of wages for the employment in any Tobacco (excluding Bidi Making) Manufactory-Revised orders-Issued

Home (Labour-II) Department

G.O Ms.No 215. Dated : 5th February,1971.

Read the following .—

1 G.O Ms No 330 Home (Labour-II) Department, dated 26-2-1966

2 G O Ms No 972 Home (Labour-II) Department, dated 28-6-1966

3 From the Chairman, Minimum Wages Committee for the employment in any Tobacoo Manufactory Lr No B/375/69, dt 25-7-1970.

4 From the Commissioner of Labour, Lr No D1/21812/69, dated 2-12-1970.

Order

The Director of Printing, Stationary and Stores Purchase is requested to publish the appended notification in the next issue of the Andhra Pradesh Gazette in English and in the language of the State.

2. The Translator to Government is requested to supply the requisite translations of the notification direct to the Director of Printing, Stationery and Stores Purchase

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

T N Capoor
Deputy Secretary to Government

NOTIFICATION

In exercise of the powers conferred by sub-section (1) of section 3 and sub-section (2) of section 5 of the Minimum Wages Act, 1943 (Central Act 11 of 1948) and after considering the advice of the Committee appointed under clause (a) of sub-section (1) of the section 5 of the said Act, the Governor of Andhra Pradesh hereby revised the minimum rates of wages as specified in coulmn (3) of the schedule below in respect of eaeh category of employees specified in column (4) thereof employed in any Tobacoo (excluding bidi making) manufactory in the State of of Andhra Pradesh

The Schedule.

| Sl No | Category of worker | All inclusive minimum wages- Daily | Monthly |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | | Rs.ps | Rs.ps |
| I | Tobacoo Handling | | |
| | 1 Men workers (General including packers) | 4.05 | 105 30 |
| | 2 Women workers (general granding and scrap-cleaning). | 3.60 | 93.60 |
| | 3. Clerks. | | 180.00 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | | Rs.p | Rs p. |
| II | Cigarette Manufacture | | |
| | 1 Men Workers (General) | 5 05 | 131 30 |
| | 2 Women Workers (General) | 4.60 | 119 60 |
| | 3 Clerks | | 200 00 |
| III. | Zarda Manufacture | | |
| | 1. Men workers (General) | 4 10 | 106.60 |
| | 2. Women workers (General) | 3.60 | 78 00 |
| | 3. Metal Box Maker | . | 140.00 |
| | 4. Clerks. | | 185 00 |
| IV. | Cigar Manufacture : | | |
| | 1. For rolling 1000 big size cigars | 4 30 | |
| | 2. For rolling 1000 small size cigars. | 3.50 | |
| | 3 Clerks or Maistry | | 130 00 |
| | 4. Accountants | | 150 00 |
| V. | Snuff Manufacture | | |
| | 1. Men worker. | 3.35 | .. |
| | 2 Women worker | 2.80 | .. |
| | 3 Metal Box Markers. | | 115 00 |
| | 4. Clerks. | . | 130 00 |

Note (a) Where the nature of work is the same, no distinction in the payment of wages should be made in the case of men and women workers.

(b) Wages for childern below 15 should be 75% of those fixed for men or women workers according to the nature of work.

(c) If any categories employed in the manufactory are left out they shall not be paid less than the minimum wages fixed for a general worker in that manufactory.

(d) Where piece-rate workers are employed in any manufacture the remuneration paid to each of them for a normal working day shall not be less than the minimum wages fixed for a general worker in that manufactory.

True Copy of

Government of Andhra Pradesh
Home Department.

Memorandum No.1157/Lab-II/71-1 Dated 5-4-1971.

Sub — Minimum Wages Act minimum wages for employment in any beedi manufactory Notified-Erratum issud

Ref — G O Ms No 215 Home (Lab-II) dated 5-2-1971.

The following erratum shall be published in the Andhra Pradesh Gazette

Erratum

In the notification No.198 published with G O No 215 Home dated 5-2-1971 at page 208 of Part I of the Andhra Pradesh Gazette dated the 4th March, 1971 the following correction shall be carried out :

Correction

In the schedule to the notification against column (3) under item 1 for the figures "115-30" the figures "105-30 shall be substituted.

శ్రీ ఎం ఓంకార్ :—వేతనాలు నిర్ణయించేటప్పుడు వారి రిప్రజెంటేటివ్స్‌తో చర్చించారా ?

శ్రీ టి అంజయ్య :—71 లో చర్చించారు.

Sri A. Sriramulu :—In answer to 'E' the Minister stated that the matter is under active consideration of the Government From what date is it under consideration and when is it likely to take any shape ?

*Sri T. Anjaiah :—Within a month, the G O can be issued.

శ్రీ ఎస్. వెంకటరత్నం ( గుంటూరు-2 ) :—గుంటూరులో పొగాకు కంపెనీలు చాలా వున్నాయి. మినిమం వేజెస్ కొన్ని కంపెనీలు మాత్రమే యిస్తున్నాయి. మెజారిటీ కంపెనీలు అమలు జరపడం లేదు. అది గవర్నమెంటు దృష్టికి వచ్చిందా ? వస్తే ఏమి చర్య తీసుకున్నారు ?

*శ్రీ టి. అంజయ్య :— ఇండస్ట్రీస్ వైజ్ మినిమం వేజెస్ ఫిక్స్ చేస్తున్నాము. అన్ని కంపెనీలు అందులో కవర్ అవుతాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—కనీస వస్తువుల ధరలు పెరుగుతున్న ఈనాడు ధన రూపంలో కాక కైండ్ రూపంలో యివ్వటానికి ప్రయత్నిస్తారా ? అటువంటి స్కీము వున్నదా ?

*శ్రీ టి అంజయ్య :—అటువంటిది యిప్పుడు మా దృష్టిలో లేదు.

శ్రీ సి. వి. కె. రావు — టొబాకో మ్యాన్యుఫాక్చరర్స్, సిగరెట్ మాన్యుఫాక్చరర్స్, స్నఫ్ మాన్యుఫాక్చరర్స్ వీరిలో డెయిలీ వేజెస్ వారు, మంత్లీ వేజెస్ వారు వుంటారు. వారికి యిదివరకు యిచ్చేది ఎంత, ఇప్పుడు ఎంత పెరిగింది, ఎంత రివైజ్ చేస్తారో చెబుతారా ?

Sri T Anjaiah .—The G O is already under the consideration of the Government

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎల్లారెడ్డి) — వేతనాలు రివైజ్ చేస్తామని అంటున్నారు కాని అంతకంటే వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అందువల్ల వేతనాలు పెంచినా ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ తెరిపించి రూపాయికి శేరు బియ్యం యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

*Sri T. Anjaiah ,—The question does not pertain to this It is only increasing the wages

శ్రీమతి జె ఈశ్వరీబాయ్ — ప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీ యే నేను అడుగుతున్నాను వేతనాలు పెంచితే వస్తువుల ధర పెరుగుతుంది కనుక కనీసం బియ్యం అయినా శేరు రూపాయికి అమ్మించే ఏర్పాటు చేస్తారా ?

*శ్రీ టి. అంజయ్య — యూనియన్స్ డిమాండ్ వేతనాలు పెంచాలని. అంతేకాని ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ పెట్టాలని కాదు.

Mr. Speaker —Under the Act, Minimum wages have been fixed,

Smt. J. Eswari Bai —I am asking whether you are going to open fair price shops or not ?

*శ్రీ టి. అంజయ్య — ప్రత్యేక ప్రశ్న అడిగితే చెబుతాను.

శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) — మినిమం వేజెస్ నుండి తప్పించు కోటానికి ప్రొప్రయిటర్స్ పల్లెటూర్లలో బ్రాంచీలు పెట్టి తక్కువ కూలి యిస్తున్నారు. అటువంటివారికి లైసెన్సులు యివ్వకుండా అరికడతారా ?

*శ్రీ టి. అంజయ్య — లేబర్ లీడర్స్‌ను, మెనేజిమెంటువారిని పిలిపించాను. కొంతమంది ఇండస్ట్రియలిస్ట్స్ కంట్రాక్టరుచేత చేయిస్తున్నారని, ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారని, తక్కువ కూలి యిస్తున్నారని తెలిసింది. మేము ఆలోచిస్తున్నాము.

శ్రీ డి. వెంకటేశం — మంత్రిగారు ఇ కి సమాధానం చెబుతూ it is under active consideration of the Government అన్నారు మొదటిది లేదన్నారు. మళ్లీ ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు. ఏది నమ్మాలి ?

*Sri T Anjaiah —We are considering revision of wages.

శ్రీ సి. వి కె రావు — మగవారికి డెయిలీవేజ్ నాల్గురూపాయల చిల్లర వుంటే స్త్రీలకు మూడు రూపాయల చిల్లర వుంది. నెలకు మగవారికి 105 రూపాయలు వుంటే స్త్రీలకు 90 రూపాయలే వుంది. ఇద్దరకూ పని ఒకటే అయినప్పుడు యీ విచక్షణ ఎందుకు చూపవలసి వస్తున్నది ? ఈ దేశానికి

ప్రధానమంత్రిగా స్త్రీ వున్నప్పుడు యీ పద్ధతి అవలంబించవచ్చునా ? దానిని తక్షణం సరిదిద్దుతారా ?

శ్రీ టి అంజయ్య —ఆ జి ఓ టేబుల్ మీద పెట్టాము We have said where the nature of work is the same, no distinction in the payment of wages should be made in the case of men and women workers.

Reorganisation of Village Panchayats (put by Sri P. Janardhana Reddy)

16—

* 5228 *Q*— Sarvasri N Venkatiah, and V B Tirumaliah :— Will the Hon Minister for Panchayati Raj be pleased to state

(a) whether the Government will take steps to reorganise the villages having population of more than 500 in Telangana area as per the provisions of the 1964 Act before the elections to the village panchyats, and

(b) whether it is a fact that the rules formulated to set up new Panchayats are contrary to the aims and objections of the Act

The Minister for Panchayati Raj —(Sri L Laxman Das)·—

(a) No Sir

(b) No Sir

9-10 a.m. శ్రీ పి. జనార్ధనరెడ్డి —అధ్యక్షా, ప్రభుత్వం యింతకు ముందు పంచాయితీలను బైఫర్ కేట్ చేయాలని రూల్సు ఫ్రేం చేశారు సభలో చెప్పారు. ఇప్పుడు నో అనడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—ఈ రూల్సును 69 లో ఫ్రేం చేయడం జరిగింది 69 తరువాత ఎక్కడైనా బైఫర్ కేట్ జరిగినా ఆ పద్ధతుల మీద జరిగినవి. వేయి జనాభా వుండాలని ఉంది అన్ని పంచాయతీలను కూడా రీఆర్గనైజ్ చేయాలన్న ఆలోచన ప్రస్తుతానికి లేదు.

శ్రీ జె దామోదరరావు·—అధ్యక్షా, గ్రామాల నుండి పంచాయతీలను బైఫర్ కేట్ చేయాలని దరఖాస్తులు వచ్చాయి ఎంత జనాభా వుంటే రెండు పంచాయలుగా విభజించడానికి వీలు వుంది ? అట్లా చేయుడానికి అధికారము ఎవరికి వుం ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—అప్లికేషన్సు పెట్టుకున్నప్పుడు రూల్సు ప్రకారముగా బైఫర్ కేట్ చేయడానికి కలెక్టర్సుకు అధికారము యివ్వబడింది.

శ్రీ జె. దామోదరరావు:—క్రైటీరియా ఏమిటి ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు --వేయి జనాభా వుండాలి, వేయి రూపాయల కంటే తక్కువ రాబడి వుండకూడదు. డిస్టన్స 5 కి మీ. లు వుండాలి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ప్రస్తుతానికి పంచాయతీలను బైఫర్‌కేట్ చేయాలనే అభిప్రాయం లేదని చెప్పారు. అది సెల్ఫ్ కాంట్రడిక్టరీగా కనబడుతున్నది. ఇదివరకు 21 సంవత్సరాలు వచ్చినవారికి ఓటింగు రైటు ఇవ్వాలని దాని దృష్ట్యా రివైజ్ చేస్తున్నట్లు చెప్పారు. అలాంటప్పుడు వేయి పాపులేషన్ వున్న అన్నింటిని ఎందుకు సెపరేట్ చేయకూడదు ? పాపులేషన్ ఎక్కువఅవుతుంది

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— ఎక్కడైనా యిన్‌కన్వీనియన్స్ వుండేప్పుడు అప్లికేషన్సు పెట్టుకుంటే కలక్టరుకు చేయడానికి అధికారము యివ్వడం అయింది వేయి జనాభా వేయి రూపాయల రాబడి వున్నప్పుడు బైఫర్‌కేట్ చేయడానికి అధికారము ఉంది హోల్‌సేల్‌గా రీఆర్గనైజ్ చేసే ఆలోచన లేదు

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు (శృంగవరపుకోట) :—అధ్యక్షా, వేయి జనాభా లిమిట్ అన్నారు వేయి జనాభా దాటి సెపరేట్ రెవిన్యూ విలేజ్‌గా వున్నప్పుడు ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తే దానిని చేయడానికి సంసిద్ధముగా వున్నారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—అప్లికేషన్సు పెట్టుకుంటే రూల్సు ప్రకారముగా కలక్టరుగారు ఆలోచన చేసి చేస్తారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి.—అధ్యక్షా, 5 కి. మీ ల దూరము వుండాలని చెప్పారు. వేయి జనాభా వేయి రూపాయల రాబడి వుండాలని చెప్పారు. రెండు కి. మీ ల దూరములో వున్నవి మేజర్ పంచాయతీలలో కలపబడి వుండడము వల్ల వాటి ఇన్‌కమ్ వీటి వినియోగమునకే సరిపోతున్నది. కలక్టరుగారు రికమండు చేసినవి కూడా ప్రభుత్వం చేయలేదు. అలాంటివి ప్రభుత్వ దృష్టికి తెస్తే వాటిని సెపరేట్ చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ యల్. లక్ష్మణదాసు :—అవి మేజర్ పంచాయతీలో వుండాలా అనేది అక్కడ వున్న పరిస్థితులనుబట్టి డిస్టెన్సునుబట్టి ప్రజల కోరికలను బట్టి ఉంటుంది కలక్టరుగారు చూడాలి.

శ్రీ పి. శ్రీరామమూర్తి.—ప్రజల కోరిక అంటే పొలిటికల్ అయిపోతుంది. క్రైటీరియా కావాలి. 150 పాపులేషన్ వుంది. దాని ఇన్‌కం 40,000 రూ. వుంది అటువంటి వాటిని విడదీయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—అప్లికేషను పెట్టుకున్నప్పుడు, ఇన్‌కమ్ వుంది అన్నప్పుడు అక్కడి ప్రజల వుద్దేశాలు తెలుసుకోవాలి ఈ విషయాలు పరిశీలన చేయడానికి కలక్టరుగారికి అధికారం యివ్వడం అయింది

కుమారి ఎం. కమలమ్మ (నక్రెకల్) :—అధ్యక్షా, ఒక గ్రామములో వేయి జనాభా వుండి, వేయి రూపాయల రాబడి వుండి, 5 కి. మీ. లకు తక్కువ వున్నప్పుడు దానిని పంచాయతీగా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యల్. లక్ష్మణదాసు :— కలక్టరుగారికి అధికారము యివ్వడం అయింది. అక్కడ ఏమైనా అన్యాయం జరిగితే ప్రభుత్వానికి తెలియజేయాలి.

శ్రీ సి వి కె రావు — వేయి జనాభా వేయి రూపాయల రాబడి వుంటే పంచాయతీ అంటే అది ప్రజల సదుపాయాలకు సరిపోతుందా ? పంచాయతీల నిర్వాహణ విషయములో అవకతవకలు వున్నవి అందుచేత వాటి పునర్వ్యవస్థీకరణ గురించి ప్రభుత్వం దూరదృష్టితో ఎందుకు వ్యవహరించకూడదు ?

శ్రీ యల్. లక్ష్మణదాసు:—ఇప్పటివరకు యీ విధంగా జరుగుతుంది. యింకా హెచ్చుగా పాపులేషన్ వున్నప్పుడు, డిస్టెన్సు హెచ్చుగా వున్నప్పుడు ఇన్‌కమ్ సరిపోయే విధంగా వుండాలన్నప్పుడు, అటువంటి పంచాయతీలను ఏర్పాటు చేసుకోవాలనే దృష్టి వుంటే ప్రభుత్వం వేరే ఆలోచన చేస్తుంది

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — మంత్రిగారు 5 కి మీ. లు వుండాలన్నారు డ్రై అండ్ ఇన్‌ల్యాండ్స్‌లో 5, 6 కి మీ లు వుండవచ్చు కాని డెల్టా ఏరియాలో కూడా అంతే అంటే కష్టం అర కి మీ ఒక కి. మీ దూరములో వున్న గ్రామాలలో కూడా డెన్సిటి ఆఫ్ పాపులేషన్ వుంటుంది. అందుకని 5 కి మీ దూరము అనే క్రైటీరియాను మార్చి ప్రజలకు వుపయోగకరంగా వుండే విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తారా ? In between a village and village one Km will be there It is a dents populated area. It is not according to expediency It is a rigid principle. It has to be amended.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు —5 కి మీ లు అని వుంది థిక్లీ పాపులేటెడ్ ఏరియాస్‌లో అంతకు తక్కువ వున్నా పర్వాలేదు మాగ్జిమం ఏరియా 5 కి మీ లు అని పెట్టారు మార్పులు కావాలని సభ్యుల అభిప్రాయం వుంటే తప్పకుండా ఆలోచన చేస్తాము

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — మంత్రిగారు కమిట్ అయినారు. 5 కి మీ లు అనేది It is not a rigid principle అని. If it is so, it is well and good.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇక్కడ రూలులో ఒక ప్రొవిజన్ వుంది "....any such local area which is beyond a distance of 5 Km may, irrespective of its population and income also be declared as a separate village."

Under that provision it can be declared.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—Suppose if it is below 5 Km ?

Mr. Speaker :—He read out the provision. If it is not obeyed, it is illegal.

శ్రీ సి. హెచ్. కాశయ్య :—అధ్యక్షా, వెంగళరావు కమిటీ సి. నరసింహం కమిటీ రిపోర్టు ఆధారముగా పంచాయతీరాజ్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వానికి వున్నప్పుడు కొత్త పంచాయతీల ఏర్పాటుకు క్రైటీరియాలో మార్పు చేయదలచుకున్నాము. మే, జూన్‌లలో ఎన్నికలు జరుగవలసిన అవసరము వుంది ఈ సందర్భములో కొత్త పంచాయతీల గురించి కలక్టర్లువద్ద వున్న దరఖాస్తులకు

సంబంధించి కొత్త పంచాయతీల నిర్మాణము గురించి కలక్టర్సుకు ఆదేశాలు యిచ్చారా ? అటువంటి ఆలోచన వుందా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు —ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు.

శ్రీ పీటర్ పాల్ —ఇప్పటి నిబంధనల ప్రకారంగా ప్రిపేర్ చేసిన పంచాయితీల గురించి సమాచారం ఏమయినా ఉన్నదా ? 9-20 a m.

శ్రీ యల్ లక్ష్మణదాసు —ఏమీ లేదండి.

REPRESENTATION OF THE TEACHERS OF VINUKONDA REGARDING 1973 STRIKE PERIOD

17—

*4794-(T) Q.—Sri A Sreeramulu,—Will the Minister for Education be pleased to state,

(a) whether the teachers of the Andhra Area went on strike during 1973 in connection with the separatist agitation ;

(b) if so, how the period of strike has been treated,

(c) whether the teachers of Vinukonda (Guntur Dist) have made any representation in this behalf, and

(d) if so, the action taken thereon?

Sri M V Krishna Rao (The Minister for Education),—

(a) Yes, sir

(b) Statement is placed on the Table of the House

(c) Yes, sir

(d) The matter is under examination

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE ON L.A.Q NO 4794-T (Starred) BY SRI A SREERAMULU M L.A.

The teachers in Andhra area paricipated in strike from different dates from 19-1 1973 to 16-3-1973 in different Districts Since the Teachers were on strike the entire strike period has to be treated as not on duty But usually the teachers are being given summer vacation for seven weeks (*i e*) 49 days every year But during 1972-73, due to strike, the teachers worked in the normal summer vacation from 24th April 1973 to 12th June 1973 to save the academic year 1972-73 and a special summer vacation of 35 days was ordered between 1-6-1973 to 5-7-1973 to all the teacher except the teachers who handled Xth class who were sanctioned 12 days summer vacation from 24-6-1973 to 5-7-1973. Government issued orders that the period of 14 days (49-35 days) in respect of all teachers and a period of 37 days (49-12) in respect of teachers who handled Xth Class should be set off against the strike period and remaining strike period exceeding 14 and 37 days refferred no above should be treated as leave to which they are eligible.

Orders were also issued treating all the teachers as on strike as it was considerd difficult to make distinction between strikers and non-strikers and that Government would consider individual cases If any representation was brought to the notice about the non-participation of the teacher in the strike

Sri A Sriramulu :—The Minister has given a very simple reply I want to know whether the teachers in Andhra Area who went on strike have been paid their salaries

శ్రీ యం వి కృష్ణారావు :—స్ట్రయిక్ పీరియడులో జీతాలు ఇవ్వలేదు

Sri A. Sriramulu :—My question is whether the teachers who went on strike in connection with the separatist agitation in Andhra were paid their salaries for the period of their absence.

Mr. Speaker :—What he says is that they are not given.

Sri A. Sriramulu :—An agrerment was concluded between the Government and the Teachers Organisation which say that they shall be paid their salaries.

శ్రీ యం వి. కృష్ణారావు :—స్ట్రయిక్ పీరియడు 19-1-73 నుంచి 16-3-73 వరకు సమ్మరు వెకేషనువారికి 35 రోజులు ఇచ్చారు. 14 నుంచి 37 రోజులు కొంతమందికి స్ట్రయికు పీరియడులో సెట్ అఫ్ చేశారు, మిగిలిన పీరియడు లీవుగా ట్రీట్ చేశారు.

Sri A Sriramulu :—The teachers working in the vacation department are not eligible for any type of leave, eventhough that period is very meagre. The Government employees have been given the concession of leave to be earned in future and they have peen paid their salaries. Will it not be proper to extend the same concession to the teachers also and see that their salaries are paid immediately so that it can be set off against the leave to be earned in future

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఏమి చేయాలనేది పరిశీలనలో ఉంది. తరువాత నిర్ణయం చేస్తారు

శ్రీ డి. వెంకటేశం :—మిగిలిన చోట్ల అదర్ ఎంప్లాయిస్‌కు జీతాలు పేంచేశారు. టీచర్సు విషయం ఎందుకు పరిశీలనలో ఉంది ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఇక్కడ ఒకటి ఉంది. ఇది వెకేషను డిపార్టుమెంటు. వెకేషను 49 రోజులు ఉంది సంవత్సరానికి మూడురోజులు లీవ్ నాట్‌డ్యూ అవుతుంది

శ్రీ యన్. వెంకటరత్నం :—టీచర్సు పిల్లల మంచికోసము పనిచేశారు. వారికి జీతాలు ఇస్తామని ఒప్పుకున్నారు ముందు. తెలంగాణా ఎజిటేషనులో స్ట్రయికుచేసిన టీచర్సుకు జీతాలు పే చేశారు. అలాగే ఆంధ్రప్రాంతంలో స్ట్రయిక్ చేసిన టీచర్సు కు జీతాలు ఎందుకు పే చేయరు ? ఎప్పటికివారికి జీతాలు పే చేస్తారు ?

శ్రీ యం వి కృష్ణారావు —ఏవిధంగా చేయాలనేది పరిశీలనలో ఉంది వెకేషను డిపార్టుమెంటు కాబట్టి ఎలాగ చేయాలనేది పరిశీలనలో ఉంది

శ్రీ ఎన్. వెంకటరత్నం — తెలంగాణా ఎజిటేషనులో టీచర్సుకు జీతాలు పే చేశారు ఆంధ్ర ప్రాంతంవారికి ఇవ్వడానికి పరిశీలనలో ఎందుకు ఉండాలి ?

శ్రీ యం వి. కృష్ణారావు —తెలంగాణా ఎజిటేషను టైములో ఏమీ చేశారో చూచి ఇప్పుడు యీ విషయంలో ఏమి చేయాలో పరిశీలించాలి.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—రాష్ట్రంలో యన్ జి వోలు తెలంగాణా కాని ఆంధ్రకాని, టీచర్సుకు తెలంగాణా కాని ఆంధ్ర కాని, భేదంలేకుండా తెలంగాణాలో టీచర్సుకు ఎలాగ పే చేశారో అదే విధంగా ఆంధ్ర ప్రాంతం టీచర్సుకు కూడ పే చేయాలి ఎజిటేషను అయి రెండు సంవత్సరాలవుతుంటె ఇంకా పరిశీలనలో ఉందంటున్నారు

శ్రీ యం. వి. కృష్ణారావు —తెలంగాణాలో ఏమి చేశారో అది చూచి తెలంగాణాలో ఇస్తే ఆంధ్ర ప్రాంతంవారికి కూడ ఇవ్వడానికి ప్రయత్నంచేస్తారు.

శ్రీ డి వెంకటేశం —పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ ఆంధ్ర ప్రాంతం టీచర్సు తెలంగాణా ప్రాంతంవారికి ఇచ్చారు మాకు కూడ ఇప్పించమని విజ్ఞాపన పత్రం ప్రభుత్వమునకు ఇచ్చుకున్నారు మంత్రిగారు తెలంగాణా ప్రాంతంలో ఏమి చేశారో తెలియదంటున్నారు వారు గ్రిప్రజంటేషను తెలంగాణా ప్రాంతం వారికి ఇచ్చారని సమర్పించుకున్నారా లేదా ప్రభుత్వానికి ?

శ్రీ యం వి. కృష్ణారావు :—పరిశీలనలో ఉందని చెప్పానుకదా

Sri D. Venkatesham :—They have no other eligibility. In this connection why not the Government sanction the leave period salary.

శ్రీ పీటర్ పాల్.—మహాజరు ఎప్పుడు అందింది ? ఎప్పటికి పరిష్కరిస్తారు ?

శ్రీ యం. వి కృష్ణారావు —అందినాయి, డిస్కస్ కూడ చేశాము. పరిశీలన చేస్తున్నారు.

శ్రీ ఎ. శ్రీ రాములు —ఇప్పటికి రెండు సం లు అయింది స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేశారు యీ జనవరి ఆఖరుకయిన ఫైనలైజు చేస్తారా ? పరిశీలన ఎన్ని రోజులు ?

శ్రీ యం వి. కృష్ణారావు —యీసెషను లోపులోనే ఫైనలైజు చేస్తాము.

## PROMOTION OF ASST LECTUREERS IN CIVIL ENGINEERING BRANCH IN GOVT POLYTECHNICS

18—

*4793-(N) Q —Sri V Palavelli (Chodavaram) —Will the Minister for Social Welfare and Technical Education be pleased to state

(*a*) whether it is a fact that several qualified candidates are not promoted from Asst Lecturer cadre to Lecturer cadre inspite of a number of vacancies existing in Civil Engineering Branch in Govt Polytechnics for the last 7 years while their counter-parts in Mechanical Engineering section were promoted to the cadre of Lecturers during June 1973, and

(*b*) if so, the reasons therefor ?

The Minister for Social Welfare (Sri B Srirama Murthy) —

(*a*) Only five vacancies of Lecturers in Civil Engineering in Govt Polytechnics that arose between 1970-74 have not yet been filled up by promotion

(*b*) The vacancies of Lecturers in Civil Engineering could not be filled up due to the fact that certain temporary Lecturers filed a Writ Petition and Writ Appeal thereon in the High Court

శ్రీ సి వి కె రావు :—హైకోర్టులో పిటీషను ఉంది కాబట్టి యీ పని చేయడానికి పూనుకోలేదన్నారు. న్యాయం ఉంటె పార్టితో సంప్రదించుకుని పరిష్కరించవచ్చుకదా ఇందులో ప్రభుత్వం లిటిగేషనుకు ఎందుకు అవకాశం ఇచ్చారు ?

శ్రీ బి. శ్రీరామమూర్తి —లిటిగేషనుకాదు కోర్టులో కేసు విచారణలో ఉంది. అది విచారణ అయితెగాని చర్యతీసుకోవడం సాధ్యంకాదు. లీగల్‌గా సాధ్యంకాదు.

శ్రీ సి వి కె. రావు :—కోర్టులో కేసు ఉంది. ఇందులో న్యాయాన్యాయాలు ప్రభుత్వముకు తెలుసుకదా. త్వరగా ఎందుకు పరిష్కరించరు ?

Mr Speaker:—The Government cannot decide what is wrong and what is right when the matter....

**Sri C. V. K. Rao ;—Let the Minister answer, Sir.**

శ్రీ వి. పాలవెల్లి ;— అయిదు వేకెన్సీలు ఎప్పటినుంచి ఉన్నాయి ? క్వాలిఫైడ్ వారు లేరా ? హైకోర్టుకు ఎందుకు వెళ్లవలసివచ్చిందో వివరాలు చెప్పండి.

శ్రీ బి శ్రీరామమూర్తి :—యీ ఖాళీలు 1970 నుంచి 1974 యీ మధ్య యీ నాలుగు సంవత్సరాల మధ్య ఏర్పడ్డాయి. మొత్తం వేకెన్సీలు ఏడు. రెండు ఫిలప్ చేసినవి అయిదు వేకెన్సీలు ఉన్నాయి ఉన్న కాండిడేట్స్ను ప్రమోట్ చేయాలి ఒక పానల్ తయారు చేశారు సర్వీస్ కమిషనుకు అది పంపిస్తారు. సర్వీస్ కమిషనువారు సెలక్టు చేస్తారు. ఆ విధంగా పనికిరాదని నియమనిబంధనలు సరిగా లేవని కోర్టుకు వారు వెళ్ళారు కోర్టులో ఉంది కాబట్టి సాధ్యంకాలేదు

శ్రీ వి. పాలవెల్లి :—1970 నుంచి 1974 వరకు ఉన్నవి ఎందుకని ఫిలప్ చేయలేదు ?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఫిలప్ చేయాలనే పానల్ తయారు చేశారు సర్వీస్ కమిషనుకు పంపించారు ప్రభుత్వముకు సర్వీస్ కమిషనుకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతుండగా కోర్టులో రిట్ వేశారు ఆ రిట్ వలన జాప్యం జరిగింది.

Sri A Sriramulu :—The Minister says that some persons have contested the panel itself. Giving up the panel, what is the difficulty for the Government to give temporary promotions without prejudice to the people who have gone to the Court? 9-30 a. m.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పుడు టెంపరరీ ప్రమోషన్సు అని వారు చెప్పారు టెంపరరీ లెక్చరర్సు హైకోర్టులో రిట్ పిటిషను వేసారు. అప్పుడు హైకోర్టువారు తీర్పు ఇచ్చేలోగా స్టేటస్కో మెయన్టెయిన్ చేయమని చెప్పారు. ఉన్న వెకెన్సీను 5. అక్కడ కాలేజీలో స్టూడెంట్సు ఇబ్బంది పడకుండా, కోర్సు సఫర్ కాకుండా చూడాలి అది చేసారు. ఉన్నవారి ద్వారా పని చేయించి క్లాసులు నిర్వహించడం జరుగుతున్నది.

Sri A Sriramulu :—Has the High Court given any direction that statusqo should be maintained? Then what steps have the Government taken in this regard ?

శ్రీ ఖాట్టం శ్రీ రామమూర్తి :—ఈ పనులు అన్ని చేసాము 1971వ సంవత్సరంలో రిట్ వేసారు. 5–4–1973 రిట్ డిస్మిస్ అయిపోయింది జూన్ నాటికి 6 మెకానికల్ ఇంజనీరింగు పోస్టులను ఫిల్ అప్ చేసాము సివిల్ ఇంజనీరింగు పోస్టులను ఫిల్ అప్ చేసే లోగా మళ్లీ రిట్ కు వెళ్ళారు. వారు ఫైనల్ గా 8–7–74న రిట్ డ్రా చేసారు. తరువాత 24–12–74న గవర్నమెంటు సర్వీసు కమీషనుకు పంపించారు. కాబట్టి తొందరలో పూర్తి అవుతుంది

శ్రీ వి. పాలవెల్లి —మెకానికల్ ఇంజనీర్సును రిక్రూట్ చేసుకొనడంలోను సివిల్ ఇంజనీర్సును రిక్రూట్ చేసుకొనడంలోను గల నిబంధనలలో ఏమైనా తేడాలు ఉన్నాయా ?

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి —ఏమీ లేవు. అన్నీ ఒకటే,

## DEVELOPMENT OF RAMAPPA TEMPLE AS A TOURIST CENTRE

19—

* 4880 Q —Sarvasri Santosh Chakravarthi (Mulug) and Kasani Narayana .-Will the Minister for Tourism be pleased to state

(a) whether there is any proposal to develop Ramappa temple as a Tourist Centre in Mulug taluk, Warangal district,

(b) if so, the amount earmarked for the same, and

(c) whether there is any proposal to develop the existing bunglow at Ramappa which is in very bad condition?

*The Minister for Tourism (Sri Ch Devananda Rao) -(a) There is no such proposal with the Government

(b) does not arise

(c) In the Fifth Five Year Plan for the Tourism Dept an amount of Rs 1 00 lakh has been provided for improvement to the Tourism Rest House at Ramappa lake

శ్రీ పి జనార్ధన రెడ్డి —అధ్యక్షా, ఈ రామప్ప దేవాలయాన్ని సందర్శించుటకు 100 సంవత్సరాలనుంచి ప్రజలు వస్తున్నారు. అటువంటి దేవాలయాన్ని వినోద పర్యటనా కేంద్రంగా అభివృద్ధి చేయుటకు యేదేని ప్రతిపాదన గలదా అంటే నో అని జవాబు చెబితే ఎలాగ? అంతకన్నా తక్కువ ఎట్రాక్టు చేసే వాటిని డెవలప్ చేస్తున్నారు వరంగల్‌లో ఒక టూరిస్టు సెంటరు కూడా లేదు కాబట్టి వరంగల్ జిల్లాను నెగ్లెక్టు చేయడం కాదా?

*డా సి. హెచ్. దేవానందరావు .—అధ్యక్షా, నేను గౌరవసభ్యులు చెప్పినదానితో ఏకీభవించడం లేదు వరంగల్‌లో ఒక పెద్ద టూరిస్టు సెంటరు పెట్టాము, 15 లక్షలతో ఒక గెస్టు హౌసు కడుతున్నాము అది ఈ టెంపుల్‌కు రెండు ఫర్లాంగుల దూరం ఉంది రామప్ప లేక్ టూరిజం రెస్టు హౌసును ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి చేయాలని అనుకొంటున్నాము. **Actually this temple is with the Archaeological Survey of India.**

స్థితిలో వుంది. సంసార స్త్రీలు అయోమయమయే పరిస్థితిలో పడే దుస్థితి ఏర్పడింది పోతే రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ మినీ క్లస్టరు స్కీమ్సు క్లస్టర్ స్కీమ్స్ సాంక్షన్ చేశారు ఈ సంవత్సరము మార్చి ఆఖరులోగా ఖర్చు పెట్టమని చెప్పారు. కాని రాష్ట్ర ప్రభుత్వం సెక్యూరిటి యిచ్చే దిక్కులేదు ఇతర రాష్ట్రాల వారు ఎలక్ట్రిసిటిబోర్డు ద్వారా తీసుకొని క్లస్టరు స్కీమ్సు పని మొదలు పెడితే మన రాష్ట్రము ఆ స్థితిలో లేదు. ఎలక్ట్రిసిటి బోర్డు చైర్మన్ తాతారావు గారు సమర్థులే ఈ ప్రభుత్వం సహకరించనందువల్ల ఎలక్ట్రిసిటి బోర్డు ఆ పని చేయకపోతున్నది. సెక్యూరిటి యివ్వడానికి నెలల కాలము ఎందుకు పడుతున్నది. సెక్యూరిటి లేనందువల్ల మన రాష్ట్రములో డబ్బు ఖర్చు కాలేదు ఈ మార్చి ఆఖరులోగా చేయాలంటే మెటీరియల్ లేదు. పోల్స్ లేవు. వారు యిచ్చిన డబ్బు వాడుకునే పరిస్థితి లేదు. పోతే ఇనామ్స్ ఎబాలిషన్ యాక్టులోని కొన్ని సెక్షన్స్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ యాక్టు 1957 లో వస్తే అది యింతవరకు అమలు కాలేదు అంటే ప్రభుత్వం సమర్థత అనాలో అసమర్థత అనాలో అర్థము కావడం లేదు. పైగా సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత ఘోరమైన పరిస్థితి ఏర్పడింది రైత్వారీ పట్టాలు యివ్వలేదు రైతులు అల్లాడిపోతున్నారు చెరువులు రిపేరు చేయకుండా నిలిపి వేశారు. ఏ రూపములో యినాం రైతులను కాపాడాలో అర్థము కాని పరిస్థితి వచ్చింది కనీసం యీ సెషన్‌లో అయినా అమెండుమెంటు తీసుకువచ్చి ఆ యాక్టును అమలు చేయకపోతే ఆ రైతులకు ఘోర పరిస్థితి వస్తుంది. ఈ ప్రభుత్వానికి ఒక విషయములో ఫస్ట్ ప్రైజ్ వస్తుంది భారత దేశములో ఏ రాష్ట్రములో లేనంత లావుగా ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రత్యేక సైజ్‌లో దోమలు వున్నాయి రాత్రిళ్లు ఆడవారు, మగవారు పిల్లలు నిద్రపోయే పరిస్థితి లేదు. ఫైలేరియా, మలేరియాలాంటి వ్యాధులతో ఆంధ్ర ప్రజానీకము బాధపడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వము వాటిని ఏమి చేయ లేక పోతున్నందుకు దోమలు థ్యాంక్స్ చెప్పాలి వెంగళరావు గారిని దోమల గార్లు సన్మానించవలసిన అవసరం ఏర్పడింది మన రాష్ట్రము డి.డి.టి కి నోచుకో లేని పరిస్థితి వుంది ఇకపోతే దేవాలయాలకు కొన్ని వేల ఎకరాలు వున్నవి. ల్యాండు సీలింగు పెట్టి వాటిని పబ్లిక్ ఆక్షన్‌లో అమ్మితే బాగుంటుంది. అట్లా వచ్చిన డబ్బును బ్యాంకులో పెడితే దాని మీద వచ్చే యింటరెస్ట్‌తో వాటిని పోషించవచ్చును. పంచాయతి రాజ్ క్రింద మైనరు యిరిగేషన్ చెరువు అంటే ఆంధ్ర ప్రాంతములో 200 ఎకరాల ఆయకట్టుకు తక్కువ వుండాలి. తెలంగాణాలో వంద దాటితే పి.డబ్లు డి వారు తీసుకుంటారు అది సమన్వయం చేస్తే బాగుం టుంది, అని నేను సూచిస్తున్నాను నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాజక్టుకు ముఖ్య మంత్రిగారు ఏప్రిల్‌లో ఫౌండేషన్ వేస్తామని వాగ్దానం చేశారు ఆర్థిక మంత్రి గారు యీ బడ్జెటులో ప్రొవైడ్ చేయలేమని చెప్పారు. పరస్పర విరుద్ధమైన ప్రకటనలు వస్తున్నాయి మంత్రివర్గము నుండి ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేసినట్లుగా ఏప్రిల్‌లో శంఖుస్థాపన చేయవలసిన బాధ్యత వారిపైన వుంది బ్యాలె న్సింగ్ రిజర్వాయరు పెన్నార్, కండ్లేరులపైన రాపూరు తాలూకాలో నిర్మించి నాన్‌డెల్టా ప్రాంతాలకు నీరు సప్లయి చేసే విషయం వుంది, అది చూడాలి. పోతే

యీ సంవత్సరము ప్రభుత్వం పెద్ద పబ్లికేషన్ యిచ్చుకున్నది. బ్రహ్మాండమైన కార్యక్రమం. వార్షికోత్సవం, మచిలీపట్నం ప్రాంతములో మంత్రులు జరుపుకున్నారు. కాని చేసిన వాగ్దానాలు నెరవేర్చడం లేదు. ప్రజలు అమాయకులు కారు, నినాదాలతో వారిని మభ్యపెట్టలేరని మనవి చేస్తున్నాను. మీ వాగ్దానాలు నీటి మూటలా వుంటున్నాయి మీరు ప్రజలను తొందరలో చూడవలసిన అవసరం వుంది మీరు ఒకసారి వెనక్కు తిరిగి పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) - اسپیکر سر - ابھی گورنر صاحب کا جو اڈریس پیس کیا گیا ہے اسمیں بنیادی طور پر عوام کا یہ احساس تھا کہ سارے ہندوستان میں جو ایجیٹیشن اور گڑ بڑ چل رہی ہے حکومت آندھرا پردیش اس تعلق سے کوئی واضح اقدام کریگی - قیمتیں جو بڑھ گئی ہیں اور جو دیگر تکالیف ہیں انکو ختم کرنیکی کوشش کریگی - لیکن بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ جس صوبہ کو سارے ہندوستان میں چاول کا خزانہ کہا جاتا ہے وہاں چاول کی قیمت میں اضافہ کر دیا گیا جسکی وجہہ سے غریب اور زیادہ پریشان ہو گئے - وہ سمجھتے تھے کہ انہیں کوئی سہولت ملیگی لیکن افسوس ہے کہ انہیں کوئی سہولت نہیں ملی - اسکے علاوہ شہر حیدرآباد میں اتنی بھیانک بیروزگاری ہے کہ لوگ راشن کی دوکانوں پر کارڈ رہن رکھوا کر غلہ لیتے ہیں - وہ راشن شاپ والے سے کہتے ہیں کہ ہمیں دو ہفتہ کا غلہ دیدو اور تم دو ہفتہ کا بلا ک کرلو - خصوصاً اولڈ سٹی کی ترقی کیلئے چیف منسٹر کا دورہ بھی ہوا تو عوام کو بڑی توقعات پیدا ہو گئیں کہ وہاں کی حالت سدھر جائیگی - انکے دورے کے بعد میونسپل کارپوریشن کے اسپیشل آفیسر کی طرف سے تمام ممبرس کو ایک رپورٹ دیگئی کہ اس دورے کے نتیجے میں کیا کیا چیزیں کی گئیں - آپ کو سن کر حیرت ہوگی کہ اس دورے کے نتیجہ میں صرف سات پینے کے پانی کے نلوں کی اجازت دی گئی - اور ایک دو جگہ زمینات بتائی گئیں کہ یہ گورنمنٹ کی ہیں اس پر کچھ کام کیا جائے - اسکے سوا آپ بتائیے کہ کیا ہوا - اسپشل آفیسر کی رپورٹ ہمارے پاس آئی کہ چار انجینیر اور تمام عہدیدار مل کر دورہ کئیے - میں سمجھتا ہوں کہ اسکی بجائے منظوریاں دی جاتیں تو بہتر تھا - ہمارا زیادہ خرچ تو پٹرول کا ہوا اور نتیجہ میں وہاں کے عوام کا کچھ نہ ہوسکا - اسلئے میں چاہونگا کہ پرانے شہر میں جو تباہی بجی ہوئی ہے اس تعلق سے کچھ کیا جائے - اولڈ سٹی کے ایم ایل ایز پر مشتمل ایک بورڈ بنایا جائے پھر یہ غور کیا جائے کہ وہاں کسطریقہ سے ڈیولپمینٹ کیا جاسکتا ہے - گذشتہ ۱۰ برس کے عرصہ میں

وهاں کوئی صنعت قائم نہیں کی گئی - وهاں بیروزگار لوگ هوٹلوں میں جا کر بیٹھ جاتے هیں اسلئے وهاں تشدد کی فضا پیدا هونے کا اندیشه رهتا هے - اگر رانے شهرمیں بڑی صنعتیں قائم نه کی جائیں اور وهاں دفاتر وغیره نه رکھے جائیں تو پھر وه علاقه کیسے ترقی کرسکتا هے -

اسی طرح اردو کا مسئله هے هماری پڑوس ریاست کرناٹک میں کنڑا زبان کے علاوه اردو میں بھی امتحان لیا جاتا هے - لیکن همارے پاس اردو کیلئے صرف باتیں کیجاتی هیں - تلگو کیلئے تو آپ نے عمل بھی کیا - اسپر مجھے کوئی اعتراض بھی نہیں هے لیکن اردو کیلئے کچھ نہیں کیا جارها هے - کرناٹک ریاست میں اردو بولنے والوں کیلئے سہولتیں فراهم کی گئی هیں اور امتحانات بھی اردو میں لئے جارهے هیں جیسا که میں نے ابھی کہا - لیکن همارے پاس باتیں زیاده هیں اور کام کچھ نہیں هے -

لا اینڈ آرڈر کا مسئله هے - پہلے لا اینڈ آرڈر اچھا تھا لیکن تھوڑے دنوں سے ڈویژن ۲ میں آٹھ قتل هوئے لیکن آٹھ کے آٹھ مجرمین کو ضمانت پر رها کر دیا گیا - آپ بتائیے که ایسے هنگامے هوں اور کچھ کاروائی نه کیجائے - عہدیداروں کے خلاف کچھ اقدام نه کیا جائے تو لا اینڈ آرڈر کیسے برقرار ره سکتا هے -

مجھے یه کہتے هوئے بڑا دکھ هوتا هے که نظام آباد میں ایک پرانی مسجد کی وهاں کے لوگ تعمیر و ترمیم کرنا چاهتے تھے - لیکن دیواریں اٹھانے کے بعد اسکو روک دیا گیا اور آج کلکٹر کے حکم سے اس جگه پر ایک یورینل بنایا جانے والا هے - اس قسم کی حرکتیں هو رهی هیں - دوسری طرف نلگنڈه میں خود وهاں کی ڈسٹرکٹ کانگریس کے صدر اور مجھے یه بھی کہتے هوئے عار نہیں هے که وهاں کے مقامی ایم ایل اے بھی اسمیں شامل هیں وهاں کے ایک قبرستان میں ایک بت لا کر بٹھایا گیا - بت بٹھا کر کہتے هیں که یه هماری زمین هے - هندوستان کی اتنی بڑی زمین هے لیکن حرکت یه هو رهی هے که هماری ماسک ( ) کی جگه پر یورینل اور قبرستان میں بت لا کر بٹھایا جاتا هے - اسی طرح قلعه میں ایک مسجد هے اس کے مینار کو توڑ دیا گیا - گورنمنٹ کے پاس ریپریزنٹیشن کیا جاتا هے تو همدردی کی باتیں زیاده کیجاتی هیں اور عملاً کچھ نہیں کیا جاتا - اگر هم غلط بات کر رهے هیں تو گورنمنٹ کو چاهئے که اسکی تردید کرے - میں نہیں چاهتا که اس قسم کی کوئی باتیں هوں لیکن کبتک هم خاموش بیٹھے رهیں -

پنشنرس کا مسئله هے - غور کرنا چاهئے که سنٹرل گورنمنٹ کیا دے رهی هے اور هماری گورنمنٹ کیا دے رهی هے -

فارسٹ ڈپارٹمنٹ میں ۹۹ فیصد مسلم ملازمین کا تبادلہ کردیا گیا ۔ آپکو یہ سن کر حیرت ہوگی کہ وہاں ناظم بارہ برس سے بیٹھا ہوا ہے ۔ ڈوسینین کیڈر کے تحت پہلے اسکا تبادلہ ہونا چاہئے لیکن جب پوچھتے ہیں تو کہا جاتا ہے سب کچھ خیریت سے ہے پان چباتے ہوئے کہتے ہیں ۔ یہ کیسی خیریت ہے ۔ میں چاہونگا کہ اسپر توجہ دیجائے ۔

میں آپکا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے موقع دیا ۔

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, యీ నాడు గవర్నరుగారి ప్రసంగం పరిశీలించి చూస్తే దేశంలో ముఖ్యంగా మన ఆంధ్రదేశంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం ఏమయినా ఉందా అని చూస్తే ఏమి లేదు ఎక్కడ చూచినా లంచగొండితనం, బ్లాక్ మార్కెటింగు, నోట్ల ముమ్మరం, అధికధరలు, కులతత్వాలు, అరాచకాలు, కరువుకాటకాలు, నిర్బంధాలు, నిరంకుశత్వం వున్నాయి. ఇవి మన ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రత్యేకతలు వీటికి సంబంధించి నంతవరకూ ఏ విధమయిన పరిష్కారమార్గము సూచింపబడలేదు. అటువంటి పరిష్కారమార్గం వుంటుందనే ఆశ లేదు కారణం ఏమంటె కాంగ్రెసు ప్రభుత్వం బూర్జువా భూస్వామి వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఈ ప్రభుత్వ వర్గ విధానమే వీటికి మూలకారణం ఈ ప్రజా ప్రభుత్వ విధానాల ప్రతిబింబమే గవర్నరుగారి ప్రసంగము. ఇంతకంటె ఎక్కువ వుంటుందని అనుకోను ఒక గౌరవ మంత్రి గారు మాకు గవర్నరుగారు ప్రసంగించేటప్పుడు అడ్డుతగలడం అంత మంచిదికాదని సలహా యిచ్చారు అంతఃపురంలో ఉన్న గవర్నరుగారికి ఎదురుగా వున్నప్పుడే మేము మొత్తుకోవాలి లేకపోతే వారికి వినపడేది ఎక్కడ ? విమర్శలు వారు వినేదిలేదు, బయటకుపోయి చూచేదిలేదు. గవర్నరు పోస్టు అప్రజాస్వామికమని మేము ముందునుంచి చెబుతూనే వున్నాము. మొదటినుంచి యీ పాలకవర్గానికి రబ్బరు స్టాంపు మాదిరిగా ఉపయోగపడే పోస్టు అది అని మేము ఆరోపణ చేస్తూనే వున్నాము. పైగా యిటీవల జరిగిన అపాయింటుమెంట్సు చూస్తే మా ఆరోపణ
11-20 a.m. నూటికి నూరు పాళ్లు నిజమనేది తెలుస్తుంది. గవర్నరు పోస్టుకు ప్రమోట్ చేయబడిన ఒకానొక మహానుభావుడు హాకాలో హైదరాబాద్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ అసోసియేషనులో కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని చాలాకాలం ప్రపంచం అంతా మ్రోగింది తరువాత ఆ మహానుభావుడు ఎన్నికలలో అనుసరించిన పద్ధతులు ఎంత గొప్పవి అంటే - సుప్రీం కోర్టువారు తప్పుడు పద్ధతులను అనుసరించారు కాబట్టి ఆయన ఎన్నికను రద్దు చేయడమే కాకుండా ఎన్నికలలో 6 సంవత్సరాలవరకు నిలబడకూడదని డిస్‌క్వాలిఫై చేశారు ఆంధ్ర తెలంగాణా మూవ్‌మెంటులో గోడలమీద స్త్రీలకు వ్యతిరేకంగా పచ్చి బూతులు వ్రాస్తే—ఇదేమిటంటే ప్రజల అభిప్రాయాలు అట్లాగ ఉన్నాయని చెప్పే సాంస్కృతికాపరుడను తీసుకొనిపోయి గవర్నరుగా పెట్టిన తరువాత గవర్నరు యొక్క............

Mr. Speaker :—Ultimately you are going not criticise the individual. You speak about the institution, that it should be abolished. Do not speak about individuals

శ్రీ ఎమ్ ఓంకార్ :—నేను వ్యక్తిగతంగా ఎవరినీ నిందించడం లేదు ఈ పరిస్థితులలో ఆ రకంగా గవర్నరుగారి పోస్టుకు విలువ వుంటే పాలకవర్గం వారు తమకు అనుకూలంగా చేసుకొంటున్నారనే విషయం మీకు మనవిచేస్తున్నాను షెడ్యూలు ప్రకారంగా డిశంబరు 11 వ తేదీనాడు అసెంబ్లీ సమావేశం జరగవలసినది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు .—అధ్యక్షా, గౌరవ సభ్యుడు మాట్లాడిన కొన్ని మాటలు ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, నేను ఎక్స్‌పంజ్ చేసేటటువంటి రిమార్కులు ఏమీ చేయలేదు. నేను మాట్లాడినది అంతా పార్లమెంటరీ భాషకు అనుకూలమైనటువంటిది. కాబట్టి నా ప్రసంగంలోని ఏ భాగాలను రికార్డు నుంచి తొలగించకూడదని ప్రార్థిస్తున్నాను. డిశంబరు 11 వ తేదీనాడు జరగవలసిన సమావేశాలను వాయిదా వేశారు. ఏమి అత్యవసర పరిస్థితి వచ్చిందని వాయిదా వేశారు ? ఆర్డినెన్సులు తీసుకువచ్చారు. అందులోను జాయింటు సెలక్టు కమిటీ పరిశీలనలో ఉన్న వాటిని తీసుకొని వచ్చారు. యుద్ధం వచ్చిందా ? అల్లకల్లోలం వచ్చిందా ? అసెంబ్లీ అంటే వారికి లెక్కలేదు. మిగతా అన్ని సంఘాలు మాదిరిగా అసెంబ్లీ కూడా ఒక జేబు సంఘంగా మార్చుకొని ఇష్టం వచ్చినట్లు పిలవడం, ఇష్టం లేనప్పుడు దానిని వెళ్ళగొట్టడం, ఇష్టం వచ్చిన విషయాన్ని ప్రవేశపెట్టడం, ఇష్టం లేని దానిని దాచివేయడం, పెట్టవలసిన దానిని ఈ రోజు పెట్టకుండా ఎప్పుడో జ్ఞాపకం వచ్చినప్పుడు పెట్టడంజరుగుతున్నది. అది బిల్లుల విషయంలోను, జి. ఓ. ల విషయంలోను. శాసనాల విషయంలోను చూస్తున్నాము. చివరకు మా కంఠశోష వినగలిగిన బాధ్యతగల మంత్రులు ఒక్కరు కూడా లేకుండా ఉన్న ఖాళీ సీట్లను చూస్తున్నాము. అందుచేత అసెంబ్లీకి ఈ మంత్రులు ఇచ్చే గౌరవం ఏమిటి ? ఈనాడు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదం—ప్రమాదం అంటే ఎక్కడనుంచి రాలేదు. ఈనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ పార్లమెంటరీ వ్యవస్థకు ప్రమాదం వచ్చిందనే విషయాన్ని నేను ఆరోపిస్తున్నాను. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో మన గవర్నరు గారు ఇచ్చినటువంటి ప్రసంగాన్ని ఇంకా కాస్త లోతుగా పోయి పరిశీలిస్తే ఇంకొక బాధాకరమైన విషయం తెలుస్తుంది. అది మీ దృష్టికి తెస్తున్నాను. గౌరవసభ్యులమని పిలవబడే మేము నడిచే బాటను నడిస్తే మైలబడిపోతుందని మాకు వేరే దారి చూపించి గవర్నరుగారిని ప్రత్యేకమైన దారిలో తీసుకొని వచ్చారు. నైజాం నవాబు దర్బా కన్నా ఇది ఏమి తక్కువ చెప్పండి. ఇది ఏమి ప్రజాస్వామికం ? పైగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధిగా ఇక్కడ వ్యవహరిస్తున్నారు. నా ప్రభుత్వం, నా ప్రభుత్వం అని తమ ప్రసంగం అంతా ప్రబోధిస్తూ ఉంటారు. కేంద్ర ప్రభుత్వం ఈనాడు మన రాష్ట్రాన్ని అధోగతికి తేవడానికి అన్ని విధాలా బాధ్యురాలై ఉన్నది. ఈ రాష్ట్రానికి కావలసినటువంటి ఆర్థిక వనరులుకూడా పెంచడం లేదు, డబ్బులు మంజూరు చేయడం లేదు.

స్కీములు త్రొక్కి పెడుతున్నది. సవతి తల్లి ప్రేమ చూపుతున్నది. ఆ వంటప్పుడు గవర్నరుగారు కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి ఏమైనా స్కీము తెచ్చారా ? ప్రజలారా. ఈ కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతున్నది, —మీరు మీ జాతితో ఉండండని చెప్పారా ? ఏమైనా బలమైన ప్రతిఘటన, ప్రజా సమీకరణ ఉంటే మాత్రం వస్తాయి లేకపోతే లేదనేది నిర్వివాదాంశమైన విషయం. పైగా మన రాష్ట్రంయొక్క ఆర్థికపరిస్థితి దేశ పరిస్థితితో ముడిపడి ఉన్న విషయం అందరికీ తెలిసినదే. 5వ పంచవర్ష ప్రణాళిక ప్రథమసంవత్సరం యొక్క గతి ఏమైనది ? 4వ పంచవర్ష ప్రణాళిక అసలు అమలులో లేకుండా పోయింది. అది సెలవు తీసుకున్నది అయిపోయింది. 5వ పంచవర్ష ప్రణాళికకూ అదేగతి పడుతుంది. ప్రారంభం అయి ఏడాది అయినది. ఈనాటికి ఆ ప్రణాళిక రూపం ఇవ్వబడలేదు. ఇంకా ఎప్పుడు యిస్తారు. ఈరకంగా చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతి తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్నది. యీ సంక్షోభంనుంచి బయట పడడం ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి సాధ్యం కాదు. ఈ బూర్జువా భూస్వామ్య ప్రభుత్వానికి అసాధ్య మని చెబుతున్నాను పైగా దాని పరిస్థితి బురదలో దిగబడిన కొంగలాగ ఉన్నది. ముక్కు పీకపోతే తోక దిగబడుతుంది. తోక తీసుకోపోతే ముక్కు దిగబడుతుంది అటు ఇటు ఊగబోతే ఉన్న కాళ్ళు కాస్త బురదలో దిగబడి నశించి పోవడం తప్ప అంతకన్నా దీనికి వేరే మార్గం లేదనే విషయం చాలా స్పష్టంగా చెబుతున్నాను. ప్రజాయుత సమస్యలకు వస్తే—జనరల్‌గా ఈనాడు భూసంస్కరణలు అమలు జరుగుతున్న తీరు చూస్తే రక్షిత కౌలుదారుకు 38 ఇ క్రింద పట్టాలు యివ్వడం కోసం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క రక్షిత కౌలుదారుకు భూమి పట్టా ఇవ్వబడ లేదు. రక్షిత కౌలుదార్లకు భూమి మీద ఖబ్జా ఇవ్వబడలేదు. పైగా జరుగు తున్నదేమంటే—అధికారులు మాత్రం జేబులు పుష్కలంగా నింపుకొంటున్నారు కేనిపోని ఆశలతో జనాన్ని కచేరిచుట్టూ పశువులులాగ తయారు చేసుకొని త్రిప్పి త్రిప్పి చావగొడుతున్నారు. వారు స్వంత పని చేసుకోకుండా, భూమి రాకుండా తిరుగుతూ వుంటే భూస్వాములు అనేక విధాలుగా లాభ పడుతున్నారు. అధికారులు లాభపడుతున్నారు. కౌలుదార్లకు భూమి దొరకడం లేదు. మిగులు భూమి విషయం అంటారా—జనవరి 1వ తేదీనుంచి మొదలు పెట్టారు. యిప్పటికి మైనర్లు అంతా మేజర్లు అయిపోయారు మిగులు భూమి లేదు. ఆ అధికారులకు పెట్టిన డబ్బు దండుగ అనే సంగతి చివరకు తెలుస్తుంది. బంజరు భూముల పంపకం చూస్తే—శ్రీ వెంగళరావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నేను జూన్, జూలై మాసాలకు పూర్తి చేస్తానని అన్నారు. అక్టోబరు ఆఖరు నాటికి సెంటు భూమి లేకుండా పంచిపెడతామని అన్నారు. తరువాత డిశంబరు ఆఖరునాటికి అన్నారు. ఇప్పుడు జనవరి ఆఖరులో ఉన్నాము. నా నియోజక వర్గం సంగతి చెబుతాను 1974వ సంవత్సరంలో ఏ ఒక్క బంజరు సాగుదారుకు కాని భూమి లేని పేదవారికి కాని పట్టా అంటూ యివ్వడం జరుగలేదు. పైగా వాళ్ళ ఖబ్జాలో ఉన్నటువంటి భూములకు పట్టాలు ఇవ్వకపోగా పట్టాలు దొరికినవారికి ఖబ్జాలు లేక భూస్వాములు క్రింద ఈ రోజు వరకు ఉన్నాయి. నేను పెట్టినటువంటి అనేకమైన కంప్లయింట్సులో ఒక్కటి కూడా విచారించి ఖబ్జా ఇవ్వడమనేది జరుగలేదు

అటువంటప్పుడు భూసమస్యలను వారు పరిష్కరించి చేస్తారు అనడంలో ఆధారం ఏమిఉన్నది? ఇక ధరల విషయం చెప్పవలసిన అవసరం లేనే లేదు బజారులో ఎక్కడ చూసినా చుక్కలు అంటుతున్నాయి. ఈనాడు మన రూపాయి విలువ 19 పైసలతో సమానమనే విషయం పార్లమెంటులో 17-12-74 న కేంద్ర ఆర్థిక మంత్రిగారు ఒప్పుకున్నారు 1949 లో రూపాయి విలువ 100 పైసలు ఉంటే ఇప్పుడు 19 పైసలకు పడిపోయింది. యింకా ధరలు ఏ రూపంలో పెరుగుతున్నాయో, ఏ స్థాయిలో ప్రజలు జీవిస్తున్నారో నేను చెప్పవలసిన పని లేదు కనీసం రైతులకు కావలసినటువంటి ఎరువులు దొరికేటట్లు ఉన్నాయా? కార్డుల సిస్టమ్ పెట్టారు. చూడడానికి బాగానే ఉన్నాయి. కాని కార్డు లేకముందు రైతులు ఏ అవస్థలకు అయితే గురి అవుతూ వచ్చారో ఆ అవస్థలే యిప్పుడు పడుతున్నారు. పైరవీలు చేయడం, వి. ఎల్ డబ్ల్యుల చుట్టూ తిరగడం తప్పడం లేదు ఒక తాలూకా వారిని యింకొక తాలూకాకు పంపడం, ఒక జిల్లా వారిని ఇంకొక జిల్లాకు పంపించడం ఈ రకమైనటువంటి యాతనలు పడి చస్తున్నారు. రెండు రోజుల ముందు ఎక్కడో ఇచ్చి అది తీసుకొని వెళ్ళకపోతే లాప్సు అయిపోతుందని అంటారు. ఇది అంతా పెద్ద కుంభకోణం ఇక లేవీ విధానం చూస్తే-నైజాం కాలంనాటి లెవీ గుర్తుకు వస్తున్నది. ఉన్నవాడు బాగానే ఉంటున్నాడు. మధ్య తరగతి రైతు మంది ఇళ్ళలో వేసుకోవలసిన గతి పడుతున్నది ఈ రకమైన దుస్థితి ఉంది పంటలు బాగా పండాయి పరవాలేదనే సంతృప్తిని గవర్నరుగారి ప్రసంగంలో వెలిబుచ్చారు. ఈనాడు గ్రామాలలో చాలా మంది ప్రజలు పస్తులు ఉంటున్నారు. మా జిల్లాలో 15 రోజులు పోతే-రామప్ప, లకణవరం, పాకాల క్రింద ఒక రకంగా పంటలు పండిన ప్రాంతాలలోనే తిండి గింజలు కనిపించవు. ఎక్కడికో పోతున్నాయి ఇప్పుడే బజారులో కిలో 2-50 పైసలు నుంచి 3 రూ.ల వరకు అమ్ముతున్నారు రెండు సంవత్సరాల క్రితం బొంబాయిలో కిలో 3 రూ లు అంటే ఆశ్చర్యం కలిగేది. ధాన్యం పండే ప్రాంతాలలో నే 3 రూ.లు అమ్మే పరిస్థితి ఏర్పడింది. తరువాత పరిశుద్ధ పాలన అంటున్నారు గొంగళిలో అన్నం పెట్టుకొని వెంట్రుకలు ఏరుకొన్నట్లు ఉంటుంది పరిశుద్ధ పాలన. ఉన్న విషయం బూర్జువా భూస్వామ్య వ్యవస్థలో సాధ్యం కాదని చెబితే మాకు బాధ లేదు. మేము చేస్తామని మంత్రులు 11-30 a.m.
గొప్పలు చెప్పుకొంటున్నారని మనవి చేస్తున్నాను.

1967-71—అసెంబ్లీ యొక్క యీ ఐదు సంవత్సరాలలో పతాక శీర్షికలతో కొన్ని విషయాలు ప్రమోగినాయి. ఎరువుల కుంభకోణము. దానిపైన ఏమి విచారణ జరిపారు? ఆ డైరక్టర్‌ను యీనాడు డైయిరీ ఫారమ్‌కు చైర్మన్‌గా చేశారు. తునికాకు వ్యాపారంలో కుంభకోణం గురించి పెద్ద హడావుడి జరిగింది. చెక్ బుక్స్, పాస్ బుక్స్ తీసుకువచ్చి ప్రదర్శనం చేశారు. ఈ రోజు వరకు దానిపైన ఏమి నిర్ణయం జరిగింది? హనుమాన్ కోఆపరేటివ్ సొసైటీ కుంభకోణం. చాలా ప్రఖ్యాతిగాంచిన కుంభకోణము. దానిని గురించి ఏమీ జరగలేదు ' సోషల్ వెల్ ఫేర్—రాఫిల్ టికెట్—ఠాకూర్ హరిప్రసాద్ పేరు ప్రమోగింది. ఇపుడు ఆ పేరు ఎక్కడా వినబడటంలేదు. ఆ సంగతి ఏమైంది? వాటర్ గేట్ ఉదంతానికి మించిన ఉదంతాలు ప్రతి నిత్యం జరుగుతున్నాయి.

బ్లాక్ మార్కెట్ అంతులేకుండా సాగుతున్నది. ఎవరైనా ఒక అధికారి బ్లాక్ మార్కెట్ దార్ ఎడల కఠినంగా వ్యవహరిస్తే తక్షణమే ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు సునీల్ ఖత్ అనే సబ్-కలెక్టర్ బ్లాక్ మార్కెటీర్ వెంటపడితే—ఆ అధికారిని ఆకస్మాత్తుగా ట్రాన్స్‌ఫర్ చేస్తే—ఆ బ్లాక్ మార్కెట్ దార్లు అందరు కొబ్బరికాయ కొట్టుకొని పండుగ చేసుకొన్నారు బ్లాక్ మార్కెట్ దార్లకు వ్యతిరేకంగా, లంచగొండులకు వ్యతిరేకంగా, అక్రమాలు జరుపుతున్నటు వంటి ఇతర అధిపతులకు వ్యతిరేకంగా గవర్నమెంట్ యాక్షన్ తీసుకొని పరిశుద్ధ పరిపాలన చేస్తుందని నమ్మటం అంటే—ఎండమావులలో నీళ్లు పుట్టటం తప్ప వేరు కాదు ఇక మన రాష్ట్రాభివృద్ధికి యీ ప్రభుత్వము యొక్క ఆసక్తి ఎంత ఉన్నదో చూడండి. ఈ ప్రభుత్వానికి తమ గ్రూపులో ఎవరిని మంత్రిని చేయాలి, ఎవరిని దింపాలి, ఎవరిని ఏ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను చేయాలి, ఎవరిని ఏ సంస్థకు డైరక్టర్‌ను చేయాలి—అనే ఆలోచన తప్పితే—రాష్ట్ర ప్రజలను కలవరపర్చే సమస్యలను గురించి ఆలోచించటం లేదు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఎక్కడ ఉన్నది? విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వస్తే ఒట్టు—అన్నట్లుగా ఉంది. నడికూడి-ఖాజీనగర్ రైల్వే లైన్ ఎక్కడ ఉన్నది? ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండి పోయింది నాగార్జునసాగర్, శ్రీశైలం, వంశధార ప్రాజెక్టులు—నా అభిప్రాయంలో రాబోయే మూడు, నాలుగు పంచవర్ష ప్రణాళికలలో కూడ పూర్తయ్యే పరిస్థితి అవకాశం లేదు. ప్రపంచ బ్యాంక్ వారు అంగీకరించి అప్పు ఇస్తే తప్ప గోదావరి బ్యారేజ్‌కి ముక్తి లేదు. ఇక కరెంట్ వ్యవహారము—కరెంట్ కొరత చూస్తే—ఇపుడు ఉన్న ఇండస్ట్రీస్ కరెంట్ కొరతవల్ల పని చేయటంలేదు. చేనేత పరిశ్రమ అతి దారుణంగా దెబ్బతిన్నది. ఇది అందరు అంగీకరించిన విషయము. ఇది మనం పరిశ్రమల రంగంలో చూస్తున్న పరిస్థితి. చిన్న నీటి వనరుల విషయం చెబుతాను. నేను అసెంబ్లీకి రాకముందునుండి—ఆరు సంవత్సరాలనుండి మా ప్రజలు—ఒక లక్ష రూపాయలు విలువ చేసే స్కీము — ముగ్గుంపురంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము పెట్టమని కోరుతూ వచ్చారు. ఆ లక్ష రూపాయలలో నాలుగవ వంతు ఆ రైతులు ఇచ్చుకొంటా మన్నారు కాని, యీనాటికీ దాని అతీగతీ లేదు. ఇక యీ ప్రభుత్వం చేసే పథకాలు ఏమిటి? ఇక నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో గవర్నమెంట్ ప్రకటించిన లెక్కలు చూస్తేనే అగుపడుతుంది ఇప్పటివరకు రిజిస్టర్డ్ అన్‌ఎంప్లాయిడ్ పీపుల్ 5 లక్షల 68 వేల 868 మంది ఉన్నారు. వారిలో ఒక్కొక్క కేటగిరి చూసినట్లయితే గుండె తరుక్కుపోతుంది 578 మంది సివిల్ ఇంజనీర్స్, 1120 మంది మెకానికల్ ఇంజనీర్స్, 784 మంది ఎలక్ట్రికల్ ఇంజనీర్స్, 792 మంది ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్, 1840 మంది మెడికల్ గ్రాడ్యుయేట్స్ 6110 మంది పోస్టుగ్రాడ్యుయేట్స్. 39,550 మంది అదర్ గ్రాడ్యుయేట్స బి.ఎ, బి ఎస్సీ, బి.కామ్ వారు, 2 లక్షల 12 వేల 880 మంది మెట్రిక్యులేట్స్ 16,958 మంది ఐ టి ఐ పాసైనవారు—ఇంతమంది నిరుద్యోగులు ఉన్నారు. ఇంత తీవ్రమైన నిరుద్యోగ సమస్య పెట్టుకొని—గవర్నర్ గారు దీనిమీద ఏమీ వ్యాఖ్యానము చేయలేదు. ముట్టుకొంటే అంటుతుందని వారికి తెలుసు, కాబట్టి వారు జాగ్రత్తగా తప్పుకొన్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగస్థులను, కార్మికులను

తీవ్రంగా కలవరపడుస్తున్న విషయం ఉంది. కరువుభత్యం, పెన్షన్ పెంచామని చెప్పుకొంటున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన చట్టాలు మన దగ్గర ఉన్నవి. పెంచిన కరువుభత్యం సగం ఇవ్వకుండా ఆపివేశారు జీతం, బోనసు, కరువుభత్యం, పెంచినవి కంపల్సరీ డిపాజిట్ చేయటం, వారికి చెందకుండా చేయటంవల్ల, జీతాలమీద బ్రతికేవారి పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో మనకు అర్థం అవుతుంది. ఇక శాంతిభద్రతల విషయం చూడండి వెంగళరావుగారు ముఖ్యమంత్రిఅయి,అధికారం చేపట్టిన తర్వాత 74 జూన్ నెలలో-101 హత్యలు 18 బందిపోటు దొంగతనాలు, 9 దోపిడీలు, 508 ఇంటికన్నం వేసిన దొంగ తనాలు, 1232 సాధారణ దొంగతనాలు 208 దొమ్మీలు జరిగినవి ఇవిచాలు వాస్తవంగా మన రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎట్లా ఉన్నవో చెప్పటానికి ఈనాడు వాస్తవంగా గ్రామాలలో పరిపాలన సాగిస్తున్నది పోలీసువారు అసెంబ్లీ లోనే పోలీసు పరిపాలన జరుగుతున్నది ఇక గ్రామసీమలలో అడిగే దిక్కు ఎవరు ? అటవీప్రాంతాలలో ప్రజలను నక్సలైట్స్‌ను పట్టుకోటానికి తెల్లవార్లు కాపలా ఉండమని బలవంతపెడుతున్నారు చలికి గజగజా వనుకుతూ ఆ జనం అంతా ఆలో లక్ష్మణా అని అవస్థ పడుతున్నారు. ఆ అవస్థ చూస్తే అర్థం అవుతుంది తప్ప—చెప్పేది కష్టము వాస్తవానికి ఆ ప్రజలకు పొలాలలోని పంట కావలాలు కాయవలసిఉన్నది. ఆ పంటచేలలో కాపలా చూసుకొని గ్రామాలలో కాపలా కాయమంటున్నారు వారిని బలవంతంగా హోమ్ గార్డ్స్‌లో చేరిపిస్తున్నారు. మగవారు కాపలా ఉంటే—పోలీసువాడు వారి ఆడవాళ్లకోసం ఇండ్లవెంబడి తెల్లవార్లు పడుతున్నారు. ఇదీ మనయొక్క నాగరికథ. ఇదీ మన స్త్రీల మాన రక్షణ ఇదీ మన ప్రజలయొక్క గౌరవం, ఆత్మగౌరవంయొక్క అభివృద్ధి అన్నమాట.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు —పోలీసు డిపార్టుమెంట్ మీద-జనరలైజ్ చేస్తూ-ఎలిగేషన్ చేస్తున్నారు. ఆ విధంగా ఆడవారి కోసం పోలీసువారు తిరుగుతున్నారని పోలీసు ఆఫీసర్స్‌కు కంప్లెయింట్ చేశారా ? స్పెసిఫిక్ ఎలిగేషన్ చేస్తే గవర్నమెంట్ ఎంక్వయిరీ చేస్తుంది. అంతేగాని—ఊరికే జనరలైజ్ చేస్తే లాభం లేదు.

శ్రీ ఎం. ఓంకార్ —కందకు లేని దురద బచ్చలికి ఎందుకు? నేను బాధ్యతతో చెబుతున్నాను. నేను వ్రాతపూర్వకంగా డి ఒ. లెటర్స్ వ్రాసి పంపించాను నేను స్పష్టంగా చెబుతున్నాను లింగాల, దుబ్బగూడెం, బొత్తవాని గూడెం, పసిర, గోవిందరావుపేట, చినబోయినపల్లి, సివాపురం— యీ గ్రామాల గురించి నేను, డి. ఒ లెటర్స్ వ్రాశాను. ఆడవారి పేర్లతో సహా ఇచ్చాను. ఈనాడు యీ ప్రభుత్వం అనుసరించే విధానాలు ఏవైతే ఉన్నవో, అవి, ఏ వర్గ ప్రజలను సంతృప్తి కలుగజేస్తున్నవి ? కార్మికులకుగాని, కర్షకులకు గాని, మధ్యతరగతి మేధావులకుగాని ఉద్యోగస్థులకుగాని,—ఎవరికీకూడ సంతృప్తి లేదు. ఎవరికి రక్షణలేదు. చివరకు మంత్రులు కూర్చున్న గద్దెలకు కూడ రక్షణలేదు, అన్ని వర్గాల ప్రజలు యీనాడు అసంతృప్తి చెంది పోరాటంలోకి

వస్తున్నారంటే—ఆ తప్పు ప్రజలపై వేయటానికి వీలులేదు. ఆ తప్పు బ్లాక్ మార్కెట్ దార్లది, ఈ ప్రభుత్వానిది. ఈనాడు గవర్నమెంట్ ప్రజాస్వామిక పద్ధతులలో యీ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించటానికి సిద్ధంగా లేకనే, ఇప్పటికీ ఎమర్జెన్సీని కొనసాగిస్తున్నది. మీసా యాక్టు ఇప్పటికీ అమలులో ఉంచారు. ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్టు అట్లాగే ఉంచారు. చివరకు రాజకీయ హత్యలకు కూడ యీ గవర్నమెంట్ పూనుకొంటున్నది: పాలకవర్గం పూనుకొంటున్నది; అని నేను స్పష్టంగా ఆరోపణ చేస్తున్నాను పార్లమెంట్‌లో దీని విషయంలో చాలా స్పెసిఫిక్‌గా అనేక రకాల ఉదంతాలు తీసుకువచ్చి చెప్పారు. నగర్వాల్ కేసు. లైసెన్సు కుంభకోణంలో రామనాధమ్ హత్య, సి బి, ఐ. డిప్యూటీ డైరెక్టర్ పాండే హత్య. ఛోప్రా హత్య—ఇవన్నీ చాలా అనుమానస్పదమైన పరిస్థితులలో జరిగాయి. మిశ్రా హత్య గురించి యీనాటికి తెలియని మెస్మరిజం అయిపోయింది. పశ్చిమ బెంగాలులో జరిగిన ఘాతుక చర్యలు మీకు తెలుసు. ఈ దేశంలో ఫాసిజానికి బీజం వేసింది ఇందిరాగాంధి పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టులను ఊచకోత కోసి ఫాసిజాన్ని పెంచుతున్నారు. ఫాసిజానికి మూలము వీరేతప్ప బయటఉన్న శక్తులు కావు మితవాదశక్తులుగాని మత తత్వశక్తులుగాని ఇతర అభివృద్ధి నిరోధక శక్తులు గురించి చెప్పే మాటలు ముందు ఒకసారి గమనిస్తే, ఏ మతతత్వ మితవాద శక్తులుకన్నా తక్కువ యీనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టి ప్రభుత్వం చేస్తున్నదని అడుగుతున్నాను. భారత దేశంలో ఉన్నటువంటి ప్రజల ఇబ్బందులకు ప్రధాన బాధ్యత యీ ప్రభుత్వానిదే ఈ ప్రభుత్వాన్ని సమూలంగా కూల్చనంతవరకు యీప్రజలకు ఏ విధంగాను ముక్తి మోక్షము ఉండదనే విషయాన్ని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

11-40 a m. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—అధ్యక్షా, ప్రప్రథమంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో గోదావరిబారేజ్ పూర్తిచేయడం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ప్రపంచ బ్యాంకునుంచి 80 కోట్ల రూపాయలు ఋణం తీసుకువచ్చి ఈ కార్యక్రమాన్ని కంప్లీట్ చేయడానికి తగినటువంటి వాతావరణం కల్పించినందుకు ఈ ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉండే సుమారు 10 లక్షల ఎకరాలు సస్యశ్యామలం అయిన భూమికి నీటి వసరు అయిన ధవళేశ్వరం ఆనకట్ట యొక్క ప్రమాద పరిస్థితి బట్టి అక్కడ ఉండే రైతులలో యిన్నాళ్లనుండి ఉండే ఆందోళనకు యిప్పుడు సై ఆఫ్ రిలీఫ్ తీసుకోడానికి అవకాశం కలుగజేసినది. యాజ్ పర్ షెడ్యూల్ 1979 జూన్ నాటికి ఈ గోదావరి బారేజ్‌ఆనకట్ట కంప్లీట్ చేయవలసిన అవసరం యున్నది. పని కొనసాగించాలని, ఏ విధమైన రెడ్ టేప్ ఎంటర్ కాకుండా చూడాలని కోరుతున్నాను గత శాసన సభ సమావేశంలో కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బారేజ్‌లో ఉండే డిఫెక్ట్సు గురించి ఎ. జి. రిపోర్టులో ఉండే యాలిగేషన్స్‌ను పురస్కరించుకొని కాల్ అటెన్‌షన్ మోషన్ తీసుకువచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు యాలిగేషన్స్ మీద టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు కమిటీవేసి ఆ రిపోర్టు నెక్స్టు వర్కింగ్ సీజన్ నాటికి తెప్పిస్తామని చెప్పడం జరిగింది. ఆ రిపోర్టు సభా వేదిక మీద పెట్టాలని కోరుతున్నాను. అక్కడ వర్క్ కమెన్స్ చేశారు. డిఫెక్ట్సు

ఉన్నారో లేదో మాకు తెలియదు గాని డిఫెక్ట్సు ఉంటే రెక్టిఫై చేస్తూ ఫర్దర్ కన్‌స్ట్రక్షన్ చేయవలసిఉంటుంది వెంటనే ఆ రిపోర్టు సభావేదకపై పెట్టించాలని కోరుతున్నాను. ఇప్పుడు ఎక్కువగా ఏ శాసన సభ్యుడు నియోజకవర్గంలోకి వెళ్ళినప్పటికి వారిని ప్రప్రథమంగా ఓటర్స్ ప్రశ్నించేది లెవి సిస్టమ్ గురించి, ప్రొక్యూర్‌మెంట్ సిస్టం గురించి మంత్రులు వాగ్దానాలు చేయవచ్చు. ముఖ్యమంత్రిగారు చెప్పవచ్చు కాని ఆచరణలో అక్కడ ఉండే అఫీషియల్స్ రైతాంగాన్ని అనేక యిబ్బందులు కలుగజేసే వాస్తవం, నియోజకవర్గం నుంచి రెండు రోజుల క్రితం వచ్చిన సభ్యులకందరికి తెలుసు ఈ కొద్ది రోజులలో రైతులలో చాల ఆందోళన కనబడుతున్నది. లెవి చేసిన రైతుల దగ్గర నుంచి ప్రొక్యూర్‌మెంట్ తీసుకోము వారిదగ్గర ఉన్నది స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు అన్నారు బాగానే యున్నది కాని ఆఫీసర్స్ లెవి చేసిన రైతు ఫ్యూచర్‌లో అగ్రికల్చర్ పర్పస్‌కు కావలసిన ధాన్యం, తినడానికి కావలసిన ధాన్యం ఉంచుకుంటే ప్రొక్యూర్‌మెంట్ తీసుకుంటామని చెపుతూ అనేక గ్రామాలలో కుప్పలకు సీల్స్ వేయడం, ధాన్యాగారాలకు సీల్స్ వేయడం జరుగుతున్నది ఎక్కువ హోర్డ్ చేసిన పెద్ద పెద్ద వారి దగ్గర పట్టుకోవడం బాగా ఉంటుంది. చిన్న రైతాంగం యొక్క కుప్పలకు సీల్ వేయడం వల్ల యిబ్బంది వస్తున్నది. కుప్పలు నూర్చడం, నూర్చకపోవడం వేరే సంగతి. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈ సంవత్సరం లఘా 90 వేల ఎకరాలలో అడిషనల్ క్రాప్ ఇవ్వడం వల్ల క్రాప్ ట్రాన్స్‌ప్లాంటేషన్, మందులు కొట్టడం యిటువంటి పనుల వల్ల హార్వెస్ట్‌చేసిన కుప్పలు త్రాషింగ్ చేయడానికి వ్యవధి లేక ఆలస్యం జరుగుతున్నది వారికి నెల రోజులు పదిహేను రోజులు వ్యవధి యివ్వడం బాగుంటుంది కుప్పలు సీళ్ళు వేస్తే ప్రజలలో అసంతృప్తి కలుగుతుంది ఈ విధమైన అసంతృప్తి పండించే రైతుల హృదయంలో కలిగడం బాగా ఉండదు చాల చోట్ల అఫిషియల్సు రైతులను మిసా క్రింద అరెస్టు చేస్తాము అంటున్నారు. గ్రామాలకు వెళ్ళడం, గ్రామ చావడిలో కూర్చోవడం, నలుగురు రైతులను పిలిచి ప్రొక్యూర్‌మెంటు యివ్వకపోతే మిసా క్రింద అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారు ఈ మాట బాగా వుండదు రాత్రింబగళ్లు కష్టపడి పండించిన రైతు స్వేచ్ఛగా తెచ్చుకోడానికి అమ్ముకోడానికి ప్రయత్నం చేస్తాడు. స్మగ్లర్‌కు, పంట పండించే రైతులకు తేడా వుంది స్మగ్లర్ దొంగతనంగా వస్తువులు తెస్తున్నాడు దొంగతనంగా అమ్ముకుంటున్నాడు రైతు దొంగతనం ఏమి చేయడంలేదు. కష్టపడి పండిస్తున్నాడు అటువంటప్పుడు రైతును మిసా క్రింద అరెస్టు చేస్తామని ఆఫీసర్స్ అనడం తగదు. **Under any circumstances they should not use this bloody word 'MISA'** ఈ విధంగా మాట్లాడ కూడదని ఆఫీసర్స్‌కు ఖచ్చితమైన యిన్‌స్ట్రక్షన్స్ యివ్వాలి. రైతులు మానసికంగా బాధ పడుతున్నారు. వారు చెప్పిన యిక్కట్లు, ప్రజా ప్రతినిధిగా సభాముఖ గా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం యున్నది. రైతులు బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు 250, 300 రూపాయలకు కొని తీసుకు వచ్చారు. అగ్రికల్చర్ ఆపరేషన్సు, కూలి రేట్లు పెరిగిపోయాయి. రెండు వేల రూపాయలకు గాని ఎడ్ల జత రావడం లేదు. ఈ విధంగా వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయినప్పుడు, లెవి యిచ్చిన తరువాత ప్రొక్యూర్‌మెంటు చేసి బలవంతంగా

తీసుకుంటాము అంటే రెండు రూపాయలు కూడ లాభం లేకుండా చేస్తాము అంటే మిగతా వారికి వీరికి డిస్క్రిమినేట్ చేస్తున్నారు అంటున్నారు. చెరుకు పండించే రైతులకు లెవి రేటు, మార్కెట్ రేటు రెండు రకాలుగా సొమ్ము చేసుకోడానికి ఆస్కారం యివ్వడం అదే కాటగిరికి చెంది ధాన్యం పండించే రైతుకు ఈ డిస్క్రిమినేషన్ ఎందుకు? దానికి కూడ సమాధానం చెప్పవలసిన బాధ్యత యున్నది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కమిట్‌మెంట్ ఏమి అయినప్పటికి రైతు యొక్క హృదయాన్ని బాధ పెట్టకుండా వీలైనంతవరకు వారికి తగిన సౌకర్యాలు చేయవలసిన బాధ్యత యున్నది ఫర్టిలైజర్స్ సప్లయి విషయంలో కూడ ప్రభుత్వం ఈ సంవత్సరం చాల శ్రద్ధ తీసుకొని కేంద్రప్రభుత్వం మీద యింప్రెస్ చేసి తగినంతగా ఎరువులు తీసుకువచ్చినందుకు సంతోషం రబీ క్రాప్‌కు 80 ఎండ్ దాకా యిస్తాను అన్నారు 46 ఎండ్ దాకా యివ్వడం జరిగింది కొన్ని కొన్ని హైబ్రిడ్ వెరైటీలకు 80 ఎన్ యిస్తే తప్ప సక్రమంగా ఈల్డ్ వచ్చే పరిస్థితి లేదు పెస్టిసైడ్స్ చాల హెవి స్టాక్స్ తూర్పు గోదావరి జిల్లాకు రావడం జరుగుతున్నది హెవి స్టాక్స్ డిస్ట్రిక్ట్స్‌లో డంప్ చేసినట్లయితే ఎక్కువ పంటవచ్చే అవకాశం యున్నది తూర్పు గోదావరి జిల్లాలో 40 ఎన్ కూడ చాల హెవిగా స్టాక్స్ డంప్ చేశారు కాని రైతుకు అందలేదు అడ్మినిస్ట్రేటివ్ లాప్స్ జిల్లాలో జరుగుతున్నది ఆఫీసర్స్ యొక్క లోపం. తొందరగా మొబిలైజ్ చేయకపోవడం జరుగుతున్నది రైతుకు అందించడంలో యిబ్బందులు వస్తున్నాయి వాటిని రెక్టిఫై చేయాలి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో లక్షా 90 వేల ఎకరాలు యిచ్చినప్పటికి నీటి పరిస్థితి సాటిస్‌ఫాక్టరిగా లేదు రాబోయే ఫిబ్రవరి నెల గడ్డు నెల పంట పొట్టమీద ఉండేటప్పుడు నీరు అవసరం వస్తుంది రెండు రోజులు నీరు లేకపోతే వివర్ అయ్యే అవకాశం యున్నది అదర్ సోర్సెస్ నుంచి అయినా నీటిని సప్లిమెంట్ చేయవలసి యున్నది బలిమెల నుంచి 2000 క్యూసెక్స్ రావలసి యున్నది అడ్మినిస్ట్రేటివ్ లాప్‌సెస్ వల్ల రావడం లేదు బలిమెల నుంచి నాలుగు వేల క్యూసెక్స్ రావాలి కిన్నెరసాని మొదలైన వాటి నీరు గోదావరిలోకి వచ్చేటట్లు చేస్తేగాని పండిన పంట సక్రమంగా రావడానికి అవకాశం ఉండదు కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ సోర్సెస్ టాప్ చేసి ఈ గాప్‌ను ఆగ్‌మెంట్ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను

11-50 a.m. తరువాత, యీ పండిన పంట కామన్‌మాన్‌కు అందేలోపల మధ్యలో వైట్ ఎలిఫెంట్‌లాగా ఎఫ్ సి ఐ వుంది వారికి మనం ధాన్యం యిచ్చి, తిరిగి ప్రజలకు తీసుకువచ్చి యిచ్చేలోపల క్వింటాల్‌కు రు 36 వారు అధికంగా ధర పెంచుతున్నారు దీనివలన కామన్‌మాన్‌కు ఎంతో హార్డ్‌షిప్ వస్తున్నది కాబట్టి ఏదో ఒక విధంగా ఎఫ్ సి ఐ వారినుంచి దీనిని తప్పించి డైరెక్టుగా డి సి యం యస్. ద్వారాగాని, కోఆపరేటివ్స్ ద్వారాగాని అమ్మించే పరిస్థితి ఏర్పాటు చేస్తే కామన్‌మాన్‌కు కొంత తక్కువ ధరకు దొరకడానికి అవకాశముంటుంది

తరువాత, రైతులలో యింకొక ప్రత్యేకమైన అలజడి కూడా వుంది పంట పండించే ప్రదేశాలలో కూడా అక్కడ పని చేసే కర్షకులకు సక్రమమైన ధరకు ధాన్యం దొరకడంలేదు. ఉదాహరణకు మా గోదావరి జిల్లాలో మేము పంట

పండించినప్పటికి అక్కడ వుండే మా రైతులకు, వ్యవసాయ కూలీలకు కావలసిన బియ్యం అక్కడ దొరకడం లేదు పండించినదంతా ప్రొక్యూర్ మెంటు అని, లెవీ అని తీసుకొచ్చి బఫర్ స్టాకుగా యిక్కడ పెట్టుకుంటున్నారు మాకు ఫెయిర్ ప్రైస్ షాప్ కావాలంటే యిది ప్రొడ్యూస్ చేసే ఏరియా మీకెందుకు ? అంటారు. ప్రొడ్యూసింగ్ ఏరియా అయినప్పటికి అక్కడ నుంచి అంతా తీసుకుపోతున్నారు. అక్కడ నుంచి స్టాకు అంతా మొబిలైజ్ చేయడం వలన అక్కడ వాక్యూమ్ క్రియేట్ అవుతున్నది. అక్కడి ప్రజలకు దొరకడం లేదు. ఇక్కడ మేం పండిస్తున్నాం, మాకే దొరకడంలేదేమని ప్రజాప్రతినిధులను వారు అడుగుతూ వుంటే వారికి ఏమి సమాధానం చెప్పాలి మేము ఏమీ చెప్పలేని పరిస్థితిలో వున్నాము జిల్లా కలెక్టరును ఫెయిర్ ప్రైస్ షాప్సు ఓపెన్ చెయ్యమంటే-నా దగ్గర బియ్యం లేవు షాప్సు ఓపెన్‌చేసి ఏమి వుపయోగం అని ఆయన హేల్ప్‌లెస్ నెస్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు ఈ ఎనామలీని రెక్టిఫై చేయమని మనవిజేస్తున్నాను

తరువాత, కాకినాడలో ఫెర్టిలైజర్ ప్లాంట్ విషయమున్నది. కాకినాడలో ఫెర్టిలైజర్ ప్లాంట్ పెట్టడానికి షావాలెస్ వారికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ రావడం జరిగింది. Collaboration వుంది. 100 కోట్ల ప్రాజెక్టు మా జిల్లాలో పెట్టే యీ ప్రాజెక్టుకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టేట్ గవర్నమెంటు ఏర్పాటు చేయాలి దురదృష్టవశాత్తూ, ఈ ఫ్యాక్టరీకి అక్కడ మైనర్ పోర్టును డెవలప్ చేస్తేతప్ప యీఫ్యాక్టరికి అవసరమైనవి ఇంపోర్టు చేసుకోవడానికిగాని, ఇక్కడ నుంచి ఎక్స్‌పోర్టు చేయడానికిగాని అవకాశముండదు ఈ పోర్టు కెపాసిటీ పెంచాలి. దీనికి పది కోట్లు కావలసి వుంటే, లాస్టియర్ ప్లాన్‌లో ఒక కోటి రూ లు యిస్తున్నామన్నారు ఈ సారి అసలు ఏమీ యివ్వలేదు అంటే, పంటపండించి దేశమంతటికీ సప్లయ్ చేసే ఆంధ్రరాష్ట్రంలో ఎటువంటి అవసరాలు వచ్చినప్పటికి, కేంద్రప్రభుత్వం ఆ నెసిసిటీస్‌ను మీట్ కాకుండా, మాకెలాంటి సంబంధం లేదు అన్నట్లుగా వూరుకోవడం చాలా అన్యాయం. ఈ విషయంలో మనం కేంద్ర ప్రభుత్వంపై ప్రత్యేకమైన వత్తిడి తీసుకువస్తేతప్ప, పదికోట్లతో యీ కాకినాడ పోర్టును డెవలప్ చేస్తేతప్ప ఎట్టి పరిస్థితులలోను యీ ప్రాజెక్టు మనకు రాదు రాక రాక మా జిల్లాలో, మన ఆంధ్రప్రదేశ్‌కు రెండవ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ వస్తే, మన రైతులకు ఎక్కువ ఖర్చు కాకుండా తక్కువ ధరకు ఫెర్టిలైజర్ అందజేయడానికి అవకాశం వున్నప్పుడు యిటువంటి పంటపండించే ప్రాంతాలకు రాకుండా, పదికోట్లు యివ్వడానికి అది కూడా ఒక్క సారి కాదు, ఫేజ్డ్ ప్రోగ్రాంలో యివ్వవచ్చును, ఆ విధంగా రెండు కోట్లు, రెండుకోట్లు చొప్పున యిచ్చినా సరిపోతుంది ; యీ విషయంలో కేంద్రప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా వుండడంవల్ల మనకి ఫ్యాక్టరీ రాకుండాపోయే అవకాశం వుంది కాబట్టి ప్రభుత్వం తప్పకుండా కేంద్రంపై గట్టి వత్తిడి తీసుకురావలసివున్నదని మనవిజేస్తున్నాను. తరువాత, ఇంకొక విషయం కూడా వుంది. ఈ ఫ్యాక్టరీకి కావలసిన యీక్విటీ రేషియో విషయంలో కూడ కొంత యిబ్బంది వస్తున్నది. షావాలెస్ కంపెనీ వారు సుమారు 40,50 కోట్ల రు లు పెట్టాలంటే వారికి సరిపడే పరిస్థితి కనపడడం లేదు ఈ ఈక్విటీ రేషియో ఎన్‌హాన్స్ చేయమని వారు రిప్రజెంట్ చేసారు. కేంద్రప్రభుత్వం ఇంకా పాలసీ మాటర్ డిసైడ్ చేసినట్లు లేదు. ఈ విషయంలో కూడా కేంద్రప్రభుత్వంపై

మనం వత్తిడి తీసుకొచ్చి వెంటనే అది మెటీరియలైజ్ అయ్యేట్లు చూడవలసినదిగా నేను కోరుతున్నాను.

తరువాత, స్టీల్ ప్లాంట్ విషయమున్నది స్టీల్ ప్లాంట్ విషయం చాలామంది సభ్యులు చెప్పారు ఇది కేవలం మిరేజ్ క్రింద కనబడుతున్నదంటున్నారు. ఇది ఆంధ్రరాష్ట్రంలో వుండే ప్రతి పిల్లవాడి రక్తంలో జీర్ణించుకుపోయివున్నటువంటిది. ఇది ఒక ప్రెస్టిజ్ విషయం క్రింద వున్నది. ఎలాగో ఫౌండేషన్ స్టోన్ వేయించ గలిగాము కాని, యీనాటివరకు ఏ విధమైన ప్రోగ్రెస్ కనిపించకపోగా, మరొక ప్రక్కన సౌత్‌లో వుండే ప్రాజెక్టుకు కోట్లాది రు. లు యివ్వడం, అక్కడ పని క్విక్ ఫేజ్‌లో జరుగుతూ వుండడం చూస్తుంటే కావాలని కేంద్రప్రభుత్వం మనని అండర్ మైన్ చేస్తున్నదా అనిపిస్తున్నది. దీనివలన కేంద్రం చిన్నచూపు చూస్తున్నదా ? అనే అనుమానం కామన్ మాన్‌లో కలగడం సహజం. ఇప్పటికీ ఫీజుబిలిటీ రిపోర్టు క్రింద యింకొక సంవత్సరకాలం పడుతుంది అంటే, యీ సంవత్సరకాలం అయ్యేప్పటికి ఏమి జరుగుతుందో కూడ తెలియని పరిస్థితి వుంది. ఈ సంవత్సరం 2 కోట్ల రు లు యిచ్చామన్నారు. రెండు కోట్లు యిచ్చా మన్నారుగాని, కాంపెన్‌సేషన్‌కు కావలసిన డబ్బు 50 లక్షల రు. లు యిచ్చే పరిస్థితి కనబడడం లేదు. ఇంక, ముఖ్యంగా దీనికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్— రాజమండ్రి నుంచి విశాఖపట్నందాకా యీ స్టీల్ ప్లాంట్‌కు ఫీడ్ కావలసిన కెనాల్ ఇన్వెస్టిగేషన్ గురించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 50 లక్షల రు. లు యివ్వమంటే యీనాటి వరకు కేంద్రం యివ్వలేదు 500 కోట్ల రు ల ప్లాంట్ ; అర కోటి రు లు కెనాల్ ఇన్వెస్టిగేషన్ కొరకు యివ్వమంటే యివ్వలేదంటే, మిగతా మనకు రావలసిన డబ్బు ఎప్పుడిస్తారు, ఎప్పుడిదిపూర్తవుతుంది? మన ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరము కనీసం 7 కోట్ల రు లయినా యిస్తే తప్ప వీల్లేదంటే ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం దానిపై శ్రద్ధతీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వంపై కేవలం మన రాష్ట్ర ప్రభుత్వమేగాక, మన పార్లమెంటు మెంబర్సును అంతా కూడా ఆయత్తం చేసి రిప్రజెంటుచేసి యీ విషయంలో సక్సీడ్ అయితేతప్ప ప్రజలముఖం చూడడానికి వీలుండదని మనవిచేస్తున్నాను.

తరువాత, యీ రాష్ట్రంలో మనం ఇండస్ట్రీస్ విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటున్నాం , అందరికి తెలుసు బాగానే జరుగుతున్నది. కాని ఎంతో మంది ఎంటర్ ప్రైసర్స్‌కు ఏ విధంగా ఇండస్ట్రీస్ పెట్టాలి : ఏ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెడితే బాగుంటుందో ప్రాక్టికల్ నాలెడ్జి లేకపోవడంవల్ల చాలామందికి పెట్టాలనేస్పిరిట్ వున్నప్పటికి ధైర్యంగా ముందుకురాలేకపోతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి నేను సజెస్టు చేసేదేమంటే — నార్తరన్ ఇండియా అంతటా అనేక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వచ్చాయి ; ఆయా ప్రాంతాలకు ఇండస్ట్రియల్ టూర్స్ స్టేట్ గవర్నమెంట్ కండక్ట్ చేస్తే బాగుంటుంది. మేజర్ ఇండస్ట్రీస్ పెట్టడం ప్రతివారికి సాధ్యం కాదు. కోట్ల రూపాయిలు పెట్టుబడిపెట్టి ఏర్పాటు చేయడం అందరికీ సాధ్యంకాదు. అటువంటప్పుడు యీ ఎంటర్ ప్రైజర్సు స్పిరిట్‌ను ప్రాపర్‌గా యుటిలైజ్ చేయడానికిగాను ఇండస్ట్రియల్ టూర్స్ స్టేట్ గవర్నమెంట్ —ఎంటైర్ ఎక్స్‌పెండిచర్ వారే భరించమనికాదు. కొంత వారు

కొంత వీరు భరించి యిటువంటి టూర్సు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. పంజాబు హరియానా వంటి ప్రాంతాలున్నాయి, ఆయా రాష్ట్రాలకు వెళ్లి అక్కడ వారు ఏ విధంగా ఏర్పాటు చేశారో ప్రాక్టికల్‌గా చూపిస్తే యిక్కడ ఫ్యాచర్‌లో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎక్కువగా ఏర్పాటు చేయడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తూ, ఆ విధంగా చేయమని కోరుతూ, నాకీ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను

## STATEMENT BY THE MINISTER FOR REVENUE
### re STRIKE BY VILLAGE OFFICERS

Mr Speaker — Minister for Revenue will make a statement regarding the Village Officers strike

*Sri P Narasa Reddy.—As Hon'ble Members are aware a large number of Village Officeres and Village Servants of the Andhra area of the State have abstained from 7-1-1975 in response to the call of the Andhra Provincial Village Officers' Association and the Rayalaseema Village Officers Association Prior to their going on strike, the two Associations had sent a list of demands to the Government Discussions were held with representatives of the Associations by me on 4-1-1975 Hon'ble Members are aware that Government had granted an amount of Rs 5/- as dearness allowance to the V Os. along with other Government and non-Government staff Despite the Government having held out an assurance to them that their further demands would be considered sympathetically by the Government, the village officers went on strike from 7-1-1975

The Government have been carefully examining the demands of the village officers Representatives of the village officers met the Chief Minister and me on 26-1-75 as also subsequently. I am glad to say that the V Os have since called off the strike pending consideration of their requests by the Government.

The Government after careful consideration of the various demands made by the Village Officers not only from the Andhra area but also from the Telangana area have taken the following decisions.—

(1) The main demand of the Village Officers relates to the question of revision of pay of village officers and village servants They have represented that since 1962 when a certain amount of interim relief was announced by the Government to the Village Officers of Andhra and Telangana, there has been no increase in the pay of the Village Officers even though ad-hoc increase of Dearness Allowance was made whenever Dearness Allowance of Non-Gazetted Covernment Employees was increased. They have, therefore, requested that in view of the increase in cost of living etc, an upward revision of the pay of Village Officers and Village Servants is called for While the

Village Officers of Andhra have represented that their scale should be brought on par with the scales of pay applicable to Village Officers in the neighbouring State of Tamil Nadu the Village Officers of Telangana have asked for an increase in the scale of remuneration payable to them The Government have, after careful consideration and taking into account the enhancement of Rs 5/- in the Dearness Allowance payable to the Village Officers and Village Servants from 1-1-1975, decided that in addition to the above the interim relief payable to the Village Officers and Village Servants in both the areas of the State should be increased by Rs 10/- and Rs 8/- respectively

(2) It was also represented on behalf of Village Officers that they are not paid any additional remuneration commensurate with the additional work involved in the collection of special levies like drainage cess, betterment codtribution etc which do not form part of their regular land revenue work As Hon'ble Members are aware Village Karnams are already being paid a certain sum in connection with the preparation of notices etc, under the Drainage Cess Act The Government have also decided that in respect of drainage cess, and betterment contribution for irrigation works, 1% of the amount collected should be disbursed to the Village establishment in such a manner as may be prescribed The amount thus disbursed to the Village establishment will be treated as having been deducted from the total amounts collected under the respective levies

(3) Another representation of the Village Officers of the Andhra area is that members of the Village establishment who went on strike during the agitation for separate Andhra in 1972 should be paid that salary in full for the strike period Hon'ble Members are aware that they have already been paid 50% of their salaries for the strike period Government have now decided that they should be paid 40% more of their salary for the period bringing the total amount to 90% of their salaries,

(4) It was also represented on behalf of the Village Officers thatthe special remuneration payable to the Village Officers in connection wilh the census of land holding conducted by the Government in 1972 has not been paid in Village Officers It is Understood that the amount had not been paid in some cases owing to want of funds Government have decided to authorise the Collectors to arrange for immediate disbursement of these amount whenever due.

(5) Another complaint of the Village Officers is that members of the Village establishment are not paid T A and D A promptly and that sizeable arrears have accumulated Government have agreed in principle that these arrears should be cleared very urgently and they will take steps to make funds available for the clearance of thesc dues

The above mentioned decisions cover the main demands made by theVillage Office,esr I have very hope that the Village Officers

would-extend thier full co-operation to the administration and attend to thier duties with redoubled vigour in order to make up for what has been lost during the strike period

Sri C V K Rao —Sir, the arbitrary manner in which the Hon'ble Minister has made a statement is very peculiar, and no copy of that statement had been placed on the Table. Is it not the duty of the Minister while expressing his view point 12-00 Noon

Mr Speaker —What has been settled, has been brought to your notice

Sri C V K Rao — We still feel there is something more to be done Atleast a copy of that statement should have been placed on the Table

Mr Speaker —He has made a statement, and copies will be placed subsequently

Sri C V K Rao — Your procedure had decided that when a Minister wanted to make a statement, a copy of the same should, invariably be placed on the Table of the House He reads so many things, and refers to so many things and in the absence of a written thing we are not able to make out what he is going on saying

Mr. Speaker — After the statement has been made, the copies will be made available

Sri C V K Rao — What is the value of a matter if we discuss after some time What is the value after the whole thing has appeared in the Press and people form their opinion Is it not the prerogative of the House to have discussion? He could have as well made the statement to the Press Certain clarifications are needed. Some of the points are disputed It is just to impress that 'we' have made statement

Mr Speaker — The copies will be supplied

Sri C V K. Rao — The V Os are not at all satisfied The Government have virtually forced them to accept certain things.

Mr Speaker — He made the statement just to say how the matter has been settled. If you have something to say you can do so later

Sri C V K Rao — After everybody knows, do I not even then have a right to express my opinion It is too much I seek certain clarifications You are here to protect our rights

Mr Speaker — He has just now made a statement, as how the matter has been settled Tomorrow the copies will be placed.

Sri C V.K. Rao — You have to give directions to the Ministers, the Minister is not to give directions to us It was as though he

wanted to sprout a surprise by making a sudden statement Can the Government, with all the facilities and the machinery at its disposal, be able to supply a few copies simultaneously and in time Is it so difficult that copies could not be typed and cyclostyled if not printed? The Minister only wanted to spring a surprise and be done away with it, as though the whole matter has been settled. There are several issues to be settled The Government is forcing the Village Officers to fall in with its own mode of thinking But strike is going on We have given notices and asked Questions also Even the Call Attention Notices are there When this is the position, he wanted to introduce the element of surprise in this thing I requested that we be allowed to have a discussion over this matter

Mr Speaker — We will consider that afterwards, not now and immediately

Sri P Narsa Reddy — We have taken this decision right now, in the morning only We thought it fit first to bring it to the notice of the Hon'ble Members at the earliest opportunity possible, before anyone else knows it I remember well only sometime back Sri C.V K Rao had himself expressed anxiety and anger when we had suggested something in a public meeting, when the House was in session Keeping that in view, and seeing that the Assembly is in session, we thought it fit to bring it to the notice of the House at the earliest opportunity possible

As for the copies of the statement they would certainly be supplied to all the Members

Sri C V K Rao — I am not objecting to the matter being first brought to the notice of the House, but

Mr Speaker — We have accepted your point.

Sri C V K Rao — If the Government is so bankcupt that it cannot afford to have a cyclostyle mechine, this House can pass a resolution for the purchase of one for the use of Department and the Minister

My point is we have missed the oportunity of asking clarifications only because the copies are not before us He read something, but I cannot ask clarifications. He has said several conflicting things Therefore, for the future, the Chair may direct that copies of the statement be invariably supplied when a statement is made I hope you will be good enough to give us time

Mr. Speaker — Now we shall take up the Motion of Thanks on Governor's Address.

MOTION OF THANKS ON THE ADDRESS BY THE GOVERNOR
(Discussions-Contd.)

Sri Ch Parasurama Naidu —His Excellency's speech is very note-worthy for its failure to deal with the major problems that are afflicting the society and the State It is no doubt a rosy picture which is sought to be presented in spite of the staring and deeming existence of major problems that are afflicting every home in the State We all know that to-day every one of us is not only hearing but feeling the cry of rising prices and inflation The prices are rising for the last 2 to 3 years, they are rising in spite of the socalled de-hearding operations and the claimed increase of agricultural production. Money is being pumped and this inflationary problem is causing the rise of prices and creating difficulties to all members of the society, not only in Andhra Pradesh but the entire India But we are concerned here with the food of the people in Andhra Pradesh Even in Andhra Pradesh which is well known to be an agricultural granary we have rise in price of paddy itself and rice also and the price is going up every moment It is this major problem that is not being tackled at all. This speech is significant for the great comission. 12-10 p m

I just invite the attention of the Hon'ble Ministers to para 15, page 7 of the Governor's Address - "Government are aware that the rising prices and the inflationary sitaution have created stresses and strians, while this is an all-India phencmenon my Government have been taking such steps as are possible at the State level to curb, hoarding, smuggling, profiteering and cornering of other essential commodities." This important matter is dealt with in such a simple way. In para 2, the Governor has given the rosiest picture that for the year 1974 ending with June, there was record production of 80 lakhs tons of grains and then in the present year 74-75 we are asked to look forward to a very satisfactory agricultural output when 8 more lakhs of acres would be brought under cultivation. So, Sir, when there is plenty and when there is record production, in this month of January, we see that prices are rising, that paddy price is rising, that rice is becoming costly Why? There is nobody to enlighten us on this problem and to tell us measures the Government is taking on this problem That is really a regrettable lapse I am afraid that the thinking of the Govenrment is not directed towards this major problem No doubt my good friends have chronicled a number of errors of the administration and I am sure the Government is taking cognisance of them for the purpose of remedying. This is a fundamental problem which calls for the greatest discipline and attention and concentration in order that the society may be at peace and feel happy. What are the factors contributing to this problem? There is imbalance between production and demand. It is this that is vitiating the entire economy I shall just refer to one instance which shows that balance of production and

demand alone can solve this prob'em My good friend Mr Srikrishna was thinking as though there is sufficient quantity of production in the State and it is only the distribution system that is wanting. I do not agree What is wanted is production itself If production and demand are equal nobody can withhold anything from the market and it will be stupid thing if he withholds The ryots cannot be credited with that sort of stupidity. They are certainly more intelligent than many of the politicians and theoreticians here. I know experts and economists all over India who have nothing to do with agriculture go on explaining theories Although I cannot claim to be an expert I still claim to have knowledge enough to understand the value and soundness of those economic theories They say that there is deposited wealth with the agriculturist and in the rural areas and we must devise every measure to draw it out and then alone the problem can be solved That is the height of folly with people who are at the helm of affairs and who have nothing to do with production. Instead of presenting a rosy picture, they must make an attempt at balancing production and demand.

The first problem is to stop production of human beings itself. The population explosion is going on at the rate of 1½ crores of population increasing every year and statisticians and experts are estimating that in the year 2000 A D the population will go to 200 corores This production of human beings will have to stop I thank the Government for the boldness in initiating a legislative measure to stop this criminal practice of multiplying the family , even enlightened friends are guilty of this It is really a crime on society and civilisation I hope the Government will put the legislation through. If the population goes on increasing at this rate how can anybody produce enough The Government is not at all giving attention to this basic problem , they seem to have withdrawn funds for family planning. Ordinary family control measures are not sufficient Population explosion is the mother of all the difficulties and problems and this problem can be met only by adopting very redical measures The fear of anybody's displeasure shall not weight with the administration ; they claim to be ravolutionaries and this revolutionary measure has to be introduced I am sure the Government will realise the gravity of the problem and will certainly take the drastic action necessary for controlling the population explosion and then alone any attempt for higher production of foodgrains will have to be made

We are constructing gigantic buildings and skyscrapers when there are huts around and when there is poverty everywhere and here what should be done first has not been done first, i e, agriculturalised industry and devolopment of agriculture. First of all, if I have food then I can have an ornament and decoration and all sorts of things

But when I have no food how can I be prosperous This food problem has to be solved At the time when we got Independence we had 2500 crores of rupees at our disposal which the British Goverement left with us All this money was wasted in the import of foodgrains This country is incapable of producing foodgrains necessary for us and I am sorry to say that even in respect of a power tiller we are wanting

we have the scarcity of it We have not even a good plough We have the genius in this country. The intelligence of this country is not less than that of anybody I stand a challenge that our intellect is no lees—there are persons who have created this civilisation, who are responsible for the finest and the highest culture, who are learned—the world is appreciating 12-20 p.m.

We have to really achive invention of the instruments necessary for the purpose of better agriculture To-day tractors are to be imported yet To-day rigs are to be imported yet. The other day, two years ago, Mr Manika Rao was trying to demonstrate to us the operation of a rig which is an indegenous product as a great achivement Is that really a creditable performance? Should not we, in this state of resources, concentrate on particular things instead of dissipating on various things? Concentrate on one project, on one idea, on one thinking and let that be achieved We know fully well that this country is an agricultural country and we are a rice-eating people and therefore, every concentration is given to it. Is that done? No, it is not done On the other hand, even the best of seeds invented by our agricultural scientists have not been fully utilised There are so many other ways of solving this food problem. Even the Dairy Farm at Visakhapatnam which we have visited as members of the Public Accounts Committee, even the Poultry Farm and many of these can be multiplied What has been done? On the other hand, there is a failure Egg is one of the food products What is done, about it? It was in the basic, elementary stage—in the first stage itself. We have failed because we have failed on this food front and other problems have come

Then there is the other fundamental problem of un-employment. Un-employment naturally flows from the population explosion and our failure to solve the food problem Not only that Sir, we have been all the while on the industrial side We have been attempting at metal-based industry But different thinking has come about, conceptions are changing with regard to making agriculture as the base of the industry Agriculture shall be industrialised and industry shall be agriculturised. We can produce sugar, we can produce tobacco and we can produce any number of varieties of cotton Why we are exporting manganese, tobacco This sort of thing is going on On the

other hand, minor industries—no major industry is necessary, no gigantic industry, of course, with the exception of some defence industries which are inevitable because we cannot allow the security of this country to suffer for any reason, even if we suffer we can put up but not the marshall resources of this country which are for the purpose of defending this country—and small scale industries will have to be encouraged, and also agricultural industry, home industry I suggest to this Government to send thousands and thousands of our agricultural boys to Punjab where, it appears, that minor industry and the cottage indusry have been made so extensive, so useful, to solve the unemployment problem And also some and of these Punjabis who have made success in the small seale industries can be brought forward After all, we are getting so many people to rehabilitate We haveg seen the Burma repatriates Ceylon repatriates and all those people trying to settle in Narsipatnam As members of the Public Accounts Committee we have seen many crores of Rupees being wasted But for this purpose crores can be invested Send those boys there and get them here. Let our entire thinking and let our resources be concentrated upon small Industries our boys can be certainly employed in it Un-employment problem can be solved only in that manner by employing them in agriculture In fact, I would like that the students of this country should not be given vacation during he transplantation season and harvesting season What is the use of giving them holidays in summer ? Let them be engaged in transplantation I know transplantation has really been done at a very disadvantageous level Whereas our scientists want, our experts want that 16 plants to be planted in a square inch, only 2 or 3 plants are planted by the coolies who naturally do not as a national job but as a mercenary job Therefore, I say transplantation is one of the greatest natural operation. No attention is given to it Unfortunately, under the above conditions, our operations have suffered and that production has suffered because our transplantation has suffered.

Our discipline has suffered more than the failure of the intelligent a I say, Sir, you please go to the Secretariat, you will find these employees, who are intelligent men, who are educated men, who are placed in the responsible positions, they are not doing their duty and they are not attending to their work They are loitering in the varandahs.

Sri C.V.K Rao.— Are our Ministers doing their duty?

Sri Ch Parasurama Naidu — I am not levelling any charge against anybody I am saying that let the ministers go round--the Ministers have failed in discharging their duties and I think, my friend Mr C V.K Rao and myself have failed in our duties; there is no exception in this country--they will find that the discipline has failed Not only that We have our vote catching device Teachers, who go on

mounting their demands are always increasing their facilities and amenities Then the organisations are there The organisations of the employees are there I do not know what they are doing Therefore, unless there is production, there is no solution to the problem Thanks to the Russian Proletariat, my friend will appreciate it What my friend says is an example Let it be followed and let there be sacrifices on the part of the workers who are responsible for production That consciousness of nationalism, dedication to duty is wanting in production Unless we increase production, this country is going to dogs We should set an example and lead the people to do what is necessary for the increase of production That does not mean that the Government is absolved of its responsibility The Government should also come forward with concentration of funds not in respect of this project or that--I know, I may go to Mr Venkatarao and ask him 'give me this road and give me that road' But they have to select it and they have to be very strict and they have to do things

And then the corroding factor and most important factor is corruption If Mr Jayaprakash Narayan's movement is to be met with, it is not by arresting him, it is not by suppressing him, it is not by throwing him down But it is by our dedication of duty, by our works, by our increasing production and bringing the people all the facilities I know it s not Mr Vengala Rao's guns that had really silenced the naxalism in Srikakulam district It is the facilities and money that has been given to these tribals that had silenced them and brought them to the normal mode of mind It is the mode of the mind, it is the psychology of the people that can deal with the major problems of the country and bring the people with prosperity and peace 12–30 p m

And with regard to corruption, I would like to make one suggestion, Sir The first and fundamental thing, the most important thing is the files Our Ministers and Administrators shall read the file. I am afraid they are not reading the files If they read the files they would make the files move within three days of their coming to the table They can even move within twenty four hours. Then 50% of the corruption would go Unfortunately the source of corruption is the keeping back of the files If a man know that a file is blocked somewhere the man comes to his house and every other place and hence corruption comes in Not only that, if corruption of the officials has to be silenced has to be dealt with, first of all corruption of the non-officials should go. I really want our non-officials occupying administrative posts to put their hands on hearts and say how many of us are free from corruption If we are not free from corruption, if the Ministers, the head of the Administration are not free from corruption what will the man in

and administrators are corrupt, the legislators are corrupt and if you are corrupt, how can you dare ask us to be not to be corrupt, So, Sir, it shall be first of all restraint upon ourselves, control upon ourselves and an environment upon ourselves. That alone can lead to our being able to control selfishness, corruption and malpractices This sort of moral regeneration is necessary. Without these things being done, the problem of our country cannot be solved

Sri Syed Hassan (Charminar) — You are joining the Congress folds And you can try to remove corruption as much as possible

Sri Ch Parasurama Naidu — I take the advice of my good friends Mr Hassan and I shall never forget him wherever I am

Sri C V.K Rao — When is he joining the Congress?

Sri Ch Parasurama Naidu — My good friend Mr Rao can wait for some time I do not know myself

So, Sir, I feel the moneys of our budget are really utilised for the major irrigation projects like Nagarjunasagar, Pochampad, Tungabhadra etc., and Power generation That is good no doubt. But one thing I want to point out

Mr Deputy Speaker — Mr Naidu, there is no time.

Sri Ch Parasurama Naidu — I will finish, Sir There is the question of education Educational reforms are being spoken of the people with revolutionary fervour must come forward with bold acts. What is the use of these Arts Colleges and multiplying Arts garaduates They are coming in thousands and thousands and loitering in the streets and making nuisance. They are bound to enter into disorder when there is no employment If thier intilligent energies are not utilised, they only take to mischief I say that these Arts Colleges are unnessary. Rs. 92 crores of our budget is utilised for it—Rs 42 crores for Elementary education and Rs 50 crores for other education These Arts Colleges can be left to themselves. We can have universal matriculation education and profession oriented The moment he comes out of the College his mind is never towards production but is always towards securing jobs There is this psychology. And as the Hon Deputy Speaker wants me to close, with these few words, I resuming my set.

12-40 p.m. శ్రీ పి. జనార్ధన రెడ్డి —అధ్యక్షా, ఈ రోజు జాతి పిత మహాత్మాగాంధి నిర్యాణ దినం. ఈ రోజు మనలకు మనం పరిశోధన చేసుకోవలసియుందని మనవి చేస్తున్నాను. స్వరాజ్యం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు మనం ఎంత అభివృద్ధిని సాధించామని చూసుకొంటే దైన్యమైన అవస్థలో వున్నామని చెప్పకతప్పదు. స్వరాజ్యం పోయి ఈ నాడు అర్థినెన్సుల రాజ్యం వచ్చింది. ఈ నాడు అవినీతి, లంచగొండితనం హెచ్చుగా పెరిగిపోతుంటే కంట్రోలు చేయలేని పరిస్థితిలో

ప్రభుత్వం వున్నది; ముఖ్యంగా హైలెవెల్ లోనే ఈ లంచగొండితనం ఎక్కువగా వున్నది. కొన్ని రోజుల క్రితం పత్రికలో ఒక వార్త వచ్చింది. అది దేవాదాయ మంత్రి రాజీనామ గురించి. 9-1-75 ఇండియన్ హెరాల్డ్ పత్రికలో "Sri Bh Sriramamarthy, Minister for Social Welfare said; 'Few families have monopolised this political line and social organisations.' Few families have monopolised అని పడింది కాంగ్రెసులోని కొన్ని కుటుంబాల చేతుల్లో ఈనాడు అధికారం వుందనేది నిజమే ననిపిస్తున్నది ఇందిరాగాంధి కుటుంబమూ, నెహ్రూ కుటుంబమూ, బ్రహ్మానంద రెడ్డి కుటుంబమూ, వెంగళరావు గారి కుటుంబమూ అని చూస్తే పై స్థాయి నుండి క్రింది వరకూ ఆ కుటుంబాల వారు అధికారంలో కన్పిస్తారు ఇది మా పార్టీ వ్యవహారం అని వారు చెప్పటానికి వీలులేదు. ఒక మంత్రి పై ఎలిగేషన్స్ వస్తే వెంగళరావు గారు ఏమి చేస్తున్నారు? ఒక మంత్రి పై ఇంకో మంత్రి అరోపణలు చేస్తుంటే దానికి సంజాయిషి చెప్పవలసింది ముఖ్యమంత్రి కాదా? విచారించవలసిన బాధ్యత వారికి లేదా? సాగి సూర్యనారాయణ రాజుగారిపై చేయబడినవి మామూలు ఎలిగేషన్స్ కావు, సీరియస్ ఎలిగేషన్స్, దాని గురించి విచారణ చేయకపోతే ప్రజలు ఏమనుకుంటారు? పత్రికల్లో ఈ వార్త పడి పెద్ద పబ్లిసిటి అయింది లారీలో సామాను తెచ్చుకొన్నారని, లేని నెంబరు ప్రభుత్వానికి ఇచ్చారని, కమీషనర్ ఆంధ్రప్రదేశ్‌లో ఆ నెంబరు గల లారీ లేదని చెప్పటం ఇవి సీరియస్ ఎలిగేషన్స్ కావాలని అడుగుతున్నాను. బంగ్లాదేశ్‌లో ఒక పార్టీ నియంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. రష్యా, చైనాలలో మాదిరి నియంతగా ఈ దేశంలో కూడా ఇందిరాగాంధి ఏది చెబితే అది అన్నట్లుగా జరుగుతున్నది మేము బానిసలుగ వుంటున్నాము అపొజిషన్‌ను మాట్లాడనివ్వరు. పార్టీ మీటింగులు కూడ దిగజారిన పరిస్థితిలో జరుగుతున్నాయంటే ఎంత అపహాస్యంగా వుంటున్నది? ఆ లారీ నెంబరు, వారి ప్రయాణం చేసిన కారు విషయాలు విచారణ చేయిస్తే అన్ని విషయాలూ బయటి బయటపడతాయి ఈ విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఇక, రైతులు ఎక్కువ గల రాష్ట్రం మనది. దక్షిణానికి ధాన్యాగారం అంటున్నాము 86 లక్షల టన్నుల ధాన్యం పండినట్లు వ్రాశారు. కాని మన రాష్ట్రంలో ప్రతిచోటా కిలో బియ్యం మూడున్నర రూపాయలు అమ్ముతున్నారు. గ్రామాలలో లెవి వసూలు చేయడం జరుగుతున్నది. మన ముఖ్యమంత్రిగారికి దమ్ములేదని చెప్పాలి నాకు అర్హత లేదని చెప్పుకోవాలి 74 రూపాయల ప్రొక్యూర్ మెంటు రేటు ఏమిటనేది ఆలోచించాలి. రైతులు భూములు అమ్ముకుంటే పండించేవారు వుండరు. గత సంవత్సరం 70 రూపాయలు ఇస్తే ఇప్పుడు ఎరువుల ధర, పన్నులు అన్నీ అధికంగా పెరిగినప్పుడు 70 నుండి 74 రూపాయలకు పెంచామని చెప్పడం శోచనీయమని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రుల సమావేశంలో మన ముఖ్యమంత్రి 100 రూపాయలకు పెంచాలని చెప్పినట్లు పత్రికల్లో వచ్చింది పంజాబు ముఖ్యమంత్రి ప్లానింగ్ కమీషన్‌తో పోట్లాడి గోధుమలకు 150 రూపాయలు చేయగల్గారు. వారిని అందుకు అభినందించాలి. ఈ

విషయంలో మనం భయపడితే లాభం లేదు ఎక్కువ ధర కోరితే నన్ను వుంచుతారో వుంచరో అని భయపడితే ప్రయోజనం లేదు అలా అయితే రాష్ట్రానికి సేవ చేయలేము 74 రూపాయలు ఇవ్వడం శోచనీయమైన విషయం రైతులకు సేవ చేస్తున్నాం అని చెబుతున్నాం ఈనాడు పెద్దపెద్ద కంపెనీలకు విద్యుచ్ఛక్తి యూనియన్ 7 పైసలకు ఇస్తుంటే అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి బాధ పడుతున్న రైతులకు 16 పైసలకు ఇస్తున్నారు ఇది ఎంత న్యాయమో ఆలోచించండి ఈనాడు రైతుకు అవసరమైన అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి బాధపడుతుంటే వారికి అందచేస్తున్న సహాయం, చేస్తున్న సేవ ఏమిటని అడుగుతున్నాను. సర్వే లెక్కల ప్రకారం మూడు సంవత్సరాల క్రింద వ్యవసాయ కూలీలు 23 పర్సంటు వుంటే ఇప్పుడు 37 పర్సంటు వున్నారు వ్యవసాయ కూలీల సంఖ్య దినదినం పెరుగుతున్నది అలా పెరుగుతూ వుంటే గ్రామ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని మనవిచేస్తున్నాను. వ్యవసాయంలో మిగులు ఏమీ వుండటం లేదు రైతు వ్యవసాయ పనిముట్లకు తన ఆదాయంలో 11 పర్సంటు మాత్రమే ఖర్చుపెట్ట గలుగుతున్నాడు మూడు పర్సంటు ఇరిగేషన్ ఫెసిలిటీస్‌కు ఖర్చుచేస్తున్నాడు. మిగిలింది తన కుటుంబ ఖర్చులకే సరిపోతున్నది వ్యవసాయం గిట్టుబాటు గాక అనేకమంది పట్టణాలకు వస్తున్నారు. రైతు అభివృద్ధి కావాలంటే రైతు అవసరాలుముందు తీర్చాలి 74 లో 25 లక్షల టన్నుల ఎరువులు వుత్పత్తి చేయాలని టార్గెట్ పెట్టుకొని 10 లక్షల టన్నులు మాత్రమే చెయగల్గారు. ఇందుచేతనే మనం కరువు కాటకాలకు గురి అవుతున్నాము రైతులకు బ్యాంకులు లోన్సు యిస్తున్నాయని అంటున్నారు ఎక్కడ యిచ్చారని అడుగుతున్నాను రిజర్వుబ్యాంకు వారి లెక్కల ప్రకారం గ్రామాలలో 80 పర్సంటు మంది రైతులు వుంటే 9 పర్సంటు మందికి మాత్రమే యిచ్చారు బ్యాంకు అప్పులను స్క్వీజ్ చేయడం జరిగింది. ఏదైనా అడిగితే ఇన్‌ఫ్లేషన్ అంటారు. అక్కడ
12-50 p.m ఇందిరాగాంధి ఏది చెబితే ఇక్కడ అది వీరు మాట్లాడతారు. ఈ యిన్‌ఫ్లేషన్ వరల్డు ఫెనామినా అన్నారు, అది పొరపాటు ఈస్టు జర్మనీలో 6 పర్సంటు ఫ్రాన్స్‌లో 8 పర్సంటు పెరిగితే మన దేశములో 30 పర్సంటు ఇన్‌ఫ్లేషన్ పెరిగింది ఇన్‌ఫ్లేషన్ అనేది వుంటుంది, కాని యిట్లా కాదు జపాన్‌లో కె. జి ధాన్యం యిస్తే 5 కె జీ ల ఎరువు వస్తుంది మనవద్ద కే జీ. ధాన్యానికి కే.జీ. ఎరువు రావడం లేదు. ఇన్‌ఫ్లేషన్‌కు రైతులు కారణం అంటున్నారు దానికి సైంటిఫికు బేసిస్ లేదు. ఇది కరప్షన్ వల్ల పెరుగుతున్నది. దేనిపైన అయినా మూడు కోట్లు ఖర్చు పెడితే కరప్షన్ క్రింద ఒకటిన్నర కోట్లు పోతుంది. ఒక కోటి మాత్రం ఆ వర్కు పైన ఖర్చు అవుతుంది. Inflation is due to corruption only. It is only man-made ఇంకొక లాజికు చెబుతాను

విపరీతంగా ధాన్యం ధర పెరిగిపోతున్నది. రైతు ఉత్పత్తి చేసేవాటి ధరలు పెరిగిపోతున్నాయి, మిగతా వాటి ధరలు పెరగడం లేదు అంటారు. కాని స్టాటిస్టిక్సు చూస్తే వ్యవసాయ వుత్పత్తుల ధరలు గత పది సంవత్సరాలలో 23 శాతం పెరిగితే వ్యవసాయేతర వస్తువుల ధరలు 83 శాతం పెరిగినవి.

We have to go not only on the basis of statistics but also on scientific basis అందుకని వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగినవి మిగతా వాటి ధరలు పెరగలేదని చెప్పడం పొరపాటు. సెంటరుకు ధాన్యం యిస్తున్నారు ఎందుకు ? అధికారమును నిలుపుకోడానికో ఇందిరా గాంధిగారిని సంతోషపెట్టడానికో, పర్వా లేదు, యిచ్చుకోండి, కాని సెంట్రల్ గవర్నమెంటు బ్యాగ్‌కు 30 రూపాయల సబ్సిడి యిస్తున్నది. అది రైతులకు చేరడం లేదు. అయినా వారికి యివ్వండి. అందుకని ప్రభుత్వము చేసే ప్రతి పని కూడా రైతులకు, గ్రామాలకు ఓటర్లకు వ్యతిరేకంగా వుంటున్నది ధరల సంగతి అందరు చెప్పారు. శ్రీకృష్ణగారు చెప్పారు. ఎఫ్ సి. ఐ ని తీసివేయండి. లెవీ ధాన్యం ధర పెంచండి, ఎక్కడి కక్కడ మిల్లు నుండి రిటేలర్స్‌కు యిస్తే సరిపోతుంది, యిబ్బంది వుండదు, శ్రీకాకుళం నుండి హైద్రాబాదుకు వచ్చి మళ్ళీ అక్కడికి పోవాలంటే ఓవర్ హెడ్ చార్జీలు ఎక్కువగా అవుతాయి ఆ డబ్బు రైతులకు చెందడం లేదు, కంజ్యూమర్స్‌కు చెందడం లేదు ఆ విషయం చూడాలి కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ పెరిగింది కనుక తక్షణమే ధాన్యం ధర పెరిగేటట్లు చూడాలి. శ్రీ నివాసులు రెడ్డి గారు చెప్పినట్లు ఒక లెవీ మాత్రమే వసూలు చేయడం లేదు. రైతుల నుండి మొత్తం ధాన్యం వసూలు చేయడం జరుగుతున్నది. వారిని స్టేటుమెంటు యివ్వమని యిబ్బంది పెట్టడం జరుగుతున్నది గ్రామాలలో ధాన్యం లేకుండా చేస్తే చిన్న రైతు, కూలీల గతి ఏమి కావాలి ? మా తాలూకాలో ఏ గ్రామములో ఫేర్ ప్రైస్ షాప్ లేదు గ్రామాలకు ధాన్యం సప్లయి చేస్తామని ప్రభుత్వం చెప్పడం శుద్ధ అబద్ధం. మీకు ఆ తాఖతు లేదు దయచేసి గ్రామాల నుండి మొత్తం ధాన్యం తీసుకోవద్దని మనవిచేస్తున్నాను. పోతే తెలంగాణా కొరకు సిక్స్‌పాయింటు ఫార్ములా అన్నారు దానివల్ల ఏమి వచ్చింది. ఏమీ లేదు సిక్స్‌పాయింట్సు అలాగే మిగిలిపోయినవి. మళ్లీ విద్యార్థులు, యువకులు, ఎన్ జి. ఓ లు తయారు అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెంట్రల్ యూనివర్శిటి ఎక్కడ వుంది. 90 కోట్లు అంటున్నారు. స్టేటు ఒరిజినల్ ప్లానులో డబ్బు లేక సిక్స్‌పాయింట్సు పేరు మీద డబ్బు కేటాయించి ప్లానులో చేయవలసిన రోడ్స్ వగైరా దీని క్రింద చేస్తున్నారు. అంతా బూటకం. ఒక పైసా రావడం లేదు మనకు ఆంధ్రలో ఒకటి తెలంగాణాలో రెండు సిమెంటు ఫ్యాక్టరీలు వచ్చేవి వుండినవి. నిన్న సిమెంటు బోర్డు ఎక్స్‌ప్రెస్‌లో వ్రాశారు, అదిలాబాదు, తాండూరులో సిమెంటు ఫ్యాక్టరీలు యివ్వడం లేదన్నారు. ఆంధ్రలో వున్నది అలాగే వుంది. తెలంగాణాకు వచ్చే రెండు షెల్వ్ అయి పోయినవి. దీని అర్థం ఏమిటి ? రీజినలిజం లేదంటారా ? ముఖ్యమంత్రిగారు మనవారు అనుకుంటే మన రెండు సిమెంటు ఫ్యాక్టరీలు పోవడం, వారిది మిగలడం ఏమిటి ? ఇదివరకు తెలంగాణాకు జరిగిన అన్యాయాలు ఎన్నో వున్నవి. అవి సరిచేస్తామన్నారు ఆ రెవ్యూ కమిటీ కూర్చుండడం లేదు. వారు చేసేదేమిటో తెలియడం లేదు. అందుకని, అధ్యక్షా, మీ సమక్షములో తెలంగాణ ఆంధ్ర లెక్కలు రెవ్యూ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి —అధ్యక్షా, గవర్నరుగారు సంక్షిప్తంగా సమగ్రత్వాన్ని చూపించాలనే ప్రయత్నముతో చేసిన ప్రసంగానికి ప్రవేశపెట్టిన అభినందన తీర్మానాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రభుత్వం తాలూకు విధానాన్ని సంపూర్ణంగా యివ్వలేకపోయినప్పటికి ప్రభుత్వం ఏ దిశలో ప్రయాణం చేస్తున్నదన్న విషయము మీద స్పష్టంగా వుందని మనవిచేస్తున్నాను. అనేకమైన కార్యక్రమాలు చేపట్టినది ప్రభుత్వం, అవి అన్ని ఆ ప్రసంగములో పొందుపర్చాలంటే అది మహా ఉద్గ్రంథము అవుతుంది కాని ప్రభుత్వముయొక్క విధానం ఎట్లా వుంది అనడానికి అది గీటురాయిగా వుందని చెప్పకతప్పదు అనేక విషయాల గురించి ప్రస్తావించారు చాలా సంతోషించవలసిన విషయం ఈ సంవత్సరము పంటల వుత్పత్తి 80 లక్షల టన్నుల దాకా వుండి రికార్డు స్థాయిని అందుకుంది దాని గురించి విమర్శకు ఏమి తావు లేదు. గత సంవత్సరము కంటే యీ సంవత్సరము హెచ్చు మొత్తాన్ని ప్రజాహిత కార్యకలాపాలకు వినియోగించాలని ప్రభుత్వం సిద్ధపడుతున్నదంటే ప్రభుత్వాన్ని అభినందించాలి ఈ ప్రభుత్వం వచ్చి 12 మాసాలు పూర్తి అయినప్పటికి వుత్సాహంగా, ఉజ్వలంగా ప్రజల మనుగడను సంపాదించాలనే స్థిర సంకల్పముతో ప్రయత్నము చేస్తుందని చెప్పడములో సందేహం లేదు ఈరోజు గ్రామాలలో చిన్న చిన్న పట్టణాలలో యుగయుగాలుగా అణగారిపోయిన బలహీనవర్గాలలో చైతన్యం వెల్వరిస్తుంది బ్రతుకుల మీద ఆశ కల్పిస్తున్నది ప్రజలను ప్రభుత్వము అనేక రకాలుగా ఆదుకుంటున్నది ఇంత చక్కటి కార్యక్రమాలు చేస్తున్నప్పటికి విద్వేషపూరితులై వ్యక్తిగత విద్వేషాలకు లోను అయి దూషించడానికి పూనుకుంటే మనము మన బాధ్యతలను నెరవేర్చినవారము అవుతామా అనే విషయం ఆలోచించవలసిన అవసరం ఏర్పడుతున్నది ఏదైనా ఒక మంచి పని చేసినప్పుడు దానిని ప్రశంసించాలి విధానములో లోపం వున్నప్పుడు దానిని సరిచేసుకోడానికి సక్రమమైన సూచన చేస్తే బాగుంటుంది. ఆ రకంగా గాకుండా భాష మన చేతిలో వుంది గదా అని యిష్టం వచ్చినట్లు ప్రయోగం చేస్తే అది ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందా? కులతత్వాలకు దిగజారిపోతే ఎంతవరకు సమంజసము అనేది ఆలోచించండి. గవర్నరుగారు తమ ప్రసంగములో అనేక విషయాలను పేర్కొన్నారు ఈ ప్రభుత్వం మేజర్ ప్రాజక్టులను సంపూర్ణంగా అతి త్వరితగతిని పూర్తి చేయాలనే సంకల్పం స్పష్టంగా చెప్పారు 75-76 లో కేంద్రం సహాయం అందజేయగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నదని చెప్పారు విశ్వసించడం గాదు యీ విశ్వాసమును కార్యరూపములోకి తీసుకురావడానికి మన యీ కల ఫలించే దానికి ప్రభుత్వం గట్టి కృషి చేయాలని కోరుతున్నాను

1-00 p.m. అంతేకాకుండా గోదావరి బారేజి నిర్మాణ గురించి ప్రపంచ బ్యాంకు సహాయంతో నిర్మించే ప్రాజక్టుగా చేపట్టేందుకు సంకల్పించడం శుభ సూచకం అని గవర్నరుగారి ప్రసంగంలో సూచించారు. నిజంగా చాలా హర్షించదగిన విషయం ఈ బారేజి ఎప్పుడో కాటన్ దొరగారి కాలంలో నిర్మించబడింది. ఈ నాడు యీ ప్రాజక్టు చాలా ప్రమాదమయిన స్థితిలో వుంది కాబట్టి యీ బారేజి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నాను. ఇది పూర్తి అయితే గోదావరి వలన ఎంతో

సహాయం కలుగుతుంది. అయితే యిక్కడ నాకు ఒక అనుమానం కలుగుతోంది. ప్రపంచ బ్యాంకు సహాయము 35 కోట్ల రూపాయలు యిస్తుందంటున్నారు. ఇది స్పష్టంగా లేదు ఈ 35 కోట్ల రూ॥లు మన ప్లాను పరిధిలోంచే యిస్తారా లేక వేరుగా యిస్తారో తెలియచేయలేదు. అది స్పష్టంగా తెలియచేయాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా యీ డబ్బు మన ప్లాన్ పరిధినుంచి రాకుండా వేరుగా యిస్తే యీ కార్యక్రమము చురుకుగా ముందుకు సాగుతుంది కాబట్టి మన ప్రభుత్వము యీ విషయంలో పట్టుబట్టి కేంద్ర ప్రభుత్వముకు నచ్చచెప్పి మన ప్లాన్ పరిధినుంచి కాకుండా ప్రత్యేకంగా యీ 35 కోట్లు రూ॥లు ఇచ్చేట్లుగా చూడాలని కోరుతున్నాను లేకపోతే యీ ప్రాజక్టును మనం త్వరగా పూర్తి చేసుకోలేము. ఇక విద్యా సౌకర్యాల గురించి చెప్పాను. సెంట్రల్ యూనివర్శిటి గురించి ఎన్నో అనుమానాలు అపోహాలు వెలువడుతున్నాయి యిక్కడ ఏర్పాటు చేస్తారనేది వుంది. త్వరగా స్పెషల్ ఆఫీసరును వేసి వాయిదా వేయకుండా ఏర్పాటుచేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను తరువాత రెండు కొత్త యూనివర్శిటీలు ఏర్పాటుచేయడానికి మన ప్రభుత్వం పూనుకుంది. చాలా సంతోషించవలసిన విషయం యూనివర్శిటి గ్రాంట్సు కమిషనుకు ప్రభుత్వం రికమెండు చేశారు. గుంటూరులో ఒకటి వరంగల్లులో ఒకటి ఏర్పాటుచేస్తామన్నారు. వెంటనే ఒక స్పెషల్ ఆఫీసరును వేసి పని ప్రారంభించి యీ రెండు యూనివర్శిటిలు వచ్చేట్లుగా చూడాలని కోరుతున్నాను. తరువాత విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరి విషయంలో మిత్రులు ఎంతో ఆవేదన ఆందోళన వెలిబుచ్చారు. 38 మంది విద్యార్థులు యువకులు యీ ఉక్కు ఫ్యాక్టరి కోసము తమ భవిష్యత్తునే కాకుండా తమ నిండు జీవితాలను బలిచేశారు. వారి రక్త తర్పణం వలననే ఈ ప్రాజక్టుకు అంకురార్పణ కలిగింది. ఈ ప్రాజక్టు ఆలశ్యం జరిగితే ఆంధ్రులు ఎవరూ సహించరు. ఇప్పుడు కొత్త ప్రాజక్టుల నిర్మాణాలు మొదలుపెట్టేది లేదని కేంద్రం వారంటున్నారు. కాని ఈ విశాఖపట్టణం స్టీల్ ఫ్యాక్టరికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కొత్త వాటిలో చేర్చకుండా త్వరగా పని ప్రారంభించేటట్లుగా ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను. అవసరమయిన నిధులు సమకూర్చి పని వెంటనే చేయాలి. మన ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కృషిచేశారు. వారు అభినందనీయులు. వారు కోరినట్లుగా కేంద్ర ప్రభుత్వం డబ్బు మంజూరు చేయడానికి మన ప్రభుత్వము కేంద్రం పయిన వత్తిడి తేవాలని కోరుతున్నాను.

బలహీనవర్గాలవారికి ముఖ్యంగా షెడ్యూలు కులాల వారికి షెడ్యూలు తెగలవారికి వెనుకబడిన వారికి ఒక కార్పొరేషను వుంది. సమాజంలో తలెత్తుకొని తిరుగలేనివారి ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేయాలి. ఇప్పుడు రిణాలు యిస్తున్నారు కావలసినవారికి పాడిపశువులను కొని ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. భూములు లేని పేదలకు బంజరు భూములిస్తున్నారు ఏదో గారడివాడు మామిడిపండును చేసినట్లుగా ఏమి చేయలేము. ఒక పద్ధతి ప్రకారంగా మన కార్యక్రమాలు సాగుతున్నాయి. జరుగుతున్న కార్యక్రమాలు చూడకుండా మాట్లాడవద్దని మిత్రులకు మనవి చేస్తున్నాను. తరువాత బాక్‌వర్డు క్లాసెస్ వారికోసం జి. ఓ యిచ్చారు. కాస్టు ప్రాతిపదిక పయిన బాక్‌వర్డు క్లాసెస్ వారికి స్కాలర్ షిప్పులు యిస్తున్నారు. హైదరాబాదు సిటిలో కాస్ట్

ప్రాతిపదిక పయిన ఒక హాస్టలు ఉంది. వారికే కాకుండా వేరేవారు ఈ హాస్టలులో ఉన్నారు అనేది ఉంది. కమ్యూనిటీ కోసం యీ హాస్టలు పెట్టారు. ఈ స్కాలర్ షిప్పులు కూడా వారికి ఇవ్వాలని జి ఓ. ఇచ్చారనేది వుంది ఆ జీ. ఓ. వెంటనే విత్ డ్రా చేసి సక్రమంగా చేయాలని కోరుతున్నాను ఇక అధిక ధరల గురించి చెప్పాలంటే దేశంలో ఇన్ ఫ్లేషను ఉంది. అండర్ డెవలప్ మెంటు కంట్రీస్ లో ఈ యిబ్బంది వుంటుందని నేను ఎకనమిక్ స్టూడెంటుగా చెబుతున్నాను యీ విషయంలో మన ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నదా లేదా అనేది చూడాలి గాని ఏదో విమర్శకోసం మాట్లాడరాదు ఎక్కడికక్కడ సూపర్ బజారులు పెట్టి, గ్రామాలలో చవక దుకాణాలు పెట్టి ప్రభుత్వం వారు సౌకర్యాలు కలుగచేస్తున్నారు. యీ ప్రయత్నం చాలదనవచ్చు కాని ఏమీ చేయలేదు అని మాత్రం ప్రభుత్వాన్ని అనవద్దని మనవిచేస్తున్నాను ప్రభుత్వం శ్రద్ధతో పెరిగే ధరలను అదుపులో పెట్టడానికి సూపర్ బజారులను పెట్టారు. అందరకు సక్రమంగా సరుకులు అందేట్లుగా చూడాలి ప్రభుత్వ మెషనరీ కట్టుదిట్టంగా ఉండాలి. విశాఖపట్టణంలో సూపర్ బజారు పయిన అపోహాలున్నాయి. ధనం దుర్వినియోగం అయినట్లుగా వార్తలున్నాయి. వెంటనే విచారణ జరిపించాలని కోరుతున్నాను. కాని ప్రజలలో ఒక ఆశ ఉంది. సూపర్ బజారులో చౌకగా వస్తువులు దొరుకుతాయనే ఆశ వుంది ప్రజలలో. మా చోడవరంలో కూడా ఒక సూపర్ బజారు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. మేజరు ప్రాజక్టుల గురించి చెప్పారు. మధ్యతరహా ప్రాజెక్టులు ప్రభుత్వం తీసుకోవాలి. తక్కువ వ్యయంతో హెచ్చు ఫలితాలు యీ మీడియం ప్రాజక్టుల వలన పొందవచ్చు. ముఖ్యమంత్రిగారు యీ విషయంలో సర్వే చేయిస్తున్నారనేది ఉంది యీ సందర్భంలో మా చోడవరం తాలూకాలో రెండు ప్రాజెక్టులు కావాలి. హెచ్చుగా మొత్తం అవసరంలేదు. ఒకటిన్నర కోట్ల రూ లు చాలు. అవి రైవాడ అని కోన అని ఉన్నాయి. అప్పటి చీఫ్ ఇంజనీరుగారు ఆ రెండు స్థలాలు చూచి ఇన్ వెస్టగేటు చేయాలన్నారు ఇన్ వెస్టిగేషన్ అయింది తరువాత కృష్ణమూర్తి

1-10 p.m నాయుడుగారు చూచి రి-ఇన్ వెస్టిగేటు చేయాలన్నారు చోడవరంలో 15 రోజుల క్రిందట శ్రీ సూర్యనారాయణ రాజుగారి అధ్యక్షతన ఒక బహిరంగసభ జరిగింది. ఈ రెండు చేయడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారని వారి అమృత హస్తాలతో పునాదిరాయి వేయించి పనిప్రారంభిస్తామని శ్రీ కృష్ణమూర్తి నాయుడు గారు ఆ సభలో హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. 40 సంవత్సరాలనుంచి ఆందోళన చెందుతున్నాము ఈ రెండు ప్రాజక్టులగురించి,ఆటువంటి 2 ప్రాజక్టులను మంజూరు చేసి ముఖ్యమంత్రిగారు పునాది రాళ్లుమాత్రమే వేస్తున్నారుఅనే అపవాదు చేస్తున్నారు. కాని రాయి వేసేముందు సమగ్రంగా పరిశీలన చేసి గ్రాంటు కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను. రాయి వేసిన తరువాత వెంటనే పని ప్రారంభించడానికి అవకాశం ఉంటేని నేను చేస్తున్నానని వారు స్పష్టంగా చెప్పారు. కాబట్టి రైవాడ, కోన రిజర్వాయర్సు చేపట్టాలని నేను హృదయ పూర్వకంగా కోరుతున్నాను విశాఖపట్టణం పరిస్థితి ఒక విపరీతమైన పరిస్థితి. విశాఖపట్టణం శాఖోపశాఖలుగా పెరుగుతున్నది. జనాభా పెరుగుతుంది అనేకమైన

ఇండస్ట్రీస్ వస్తున్నాయి. అక్కడ దాహం మాత్రం తీరడంలేదు మంచి నీళ్ల కొరత హెచ్చుగా ఉన్నది ప్రభుత్వాన్ని పదే పదే అర్థిస్తున్నాము. గోదావరి జలాలు మళ్లిస్తే తప్ప విశాఖపట్టణంలో నీటికొరత తీరదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను 2 డివిజనులు అనకాపల్లిలో ఏర్పాటు చేసారు. ఇది ఇన్వెస్టిగేషను చేయమని అన్నారు. అది మొదలుపెట్టి తొందరగా చేయించాలని కోరుతున్నాను. ఇది గొట్టాలద్వారా తీసుకొని వచ్చి స్టీల్ ప్లాంటుకు ఇస్తారా అనేది స్పష్టంగా చెప్పారని కోరుతున్నాను అది ఓపెన్ చానెల్ అయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమం శీఘ్రతరంగా పూర్తి కావడానికి పూనుకోవాలని నేను ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను విశాఖపట్టణం జిల్లా క్షామ పీడిత ప్రాంతంగా ఉన్నది ఈ బాధ 10 సంవత్సరాలనుంచి ఉన్నది. ఈ కరువుకాటకాల కౌగిలినుంచి మేము తప్పుకోవడంలేదు ప్రజలు నలిగిపోతున్నారు. మంచినీళ్లకు కూడా మేము ఇబ్బంది పడుతున్నాము ఈ పరిస్థితులలో రెవిన్యూ మంత్రిగారు స్టేట్మెంటు చేస్తూ క్షామ పీడిత ప్రాంతంగా ప్రకటించడానికి అంగీకరించకపోయినా కరువు పనులు ప్రారంభించడానికి కొంత గ్రాంటు ఇస్తామని అన్నారు. చాలా సంతోషం ఈ సందర్భంలో వారిని అభినందిస్తున్నాను కాని ఒకప్రక్క పంటలు పోయాయి. కరువు వల్ల ప్రజలు బాధపడుతున్నారని అంగీకరిస్తూనే అక్కడ లెవీని, ప్రొక్యూర్మెంటును వసూలు చేస్తున్నారు. విశాఖపట్టణం జిల్లానుంచి వస్తే ఎంత, రాకపోతే ఎంత, అనే ఉదారవైఖరి అవలంబించి లెవిని, ప్రొక్యూర్మెంటును రద్దుచేయించేందుకు జిల్లాను క్షామపీడిత ప్రాంతంగా ప్రకటించాలని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను రైతులకు సంబంధించినంతవరకు షుగర్ కేన్ ప్రయిస్ ఒకటి ఉన్నది. ఫెర్టిలైజర్సు రేట్సు గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం 2, 3 రెట్లు పెరిగాయి ఇక బ్లాక్మార్కెట్లో అయితే చాలా ఎక్కువ పెట్టి కొనాలి. కాబట్టి చెరకు కేన్కు ఇచ్చే ధర వారికి గిట్టుబాటు అవుతుందో లేదో ఆలోచించి వారికి గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతున్నాను గుండెకు రక్తం తీసుకొనిరావడానికి నరాలు ఏరకంగా ప్రాధాన్యమో గ్రామసీమల అభివృద్ధికి రోడ్సు అంత ప్రాధాన్యమని నేను అనుకొంటున్నాను. నా నియోకజవర్గం చూస్తే రోడ్ల పరిస్థితి చాలా దుస్థితిగా ఉన్నది కాబట్టి నా నియోజకవర్గంలోని చోడవరం, గౌరవరం రోడ్సును ప్రభుత్వాన్ని తీసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం వారు పరిశీలన చేస్తున్నారు వెంటనే ఆ గ్రాంట్సు ఇస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. చోడవరం జూనియర్ కాలేజి ఒకటి ఉన్నది. ఇది మొట్టమొదట జిల్లా పరిషత్ హైస్కూలులోనే పెట్టారు ఈ కాలేజీలో ఒక భాగం కూలిపోయింది. ఇప్పుడు విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి వెంటనే వాటికి రిపెయిర్సు చేయించాలని మనవిచేస్తున్నాను ప్రతి సంవత్సరం కూడా కాలేజి చదువు చదువుకుందాము అంటే విద్యార్థులకు కష్టంగా ఉంటున్నది. వారికి సీట్లు దొరకడంలేదు విశాఖపట్టణం జిల్లాలో. కాబట్టి ఏ రకంగా ఆలోచన చేసి అయినా, చోడవరంలో ఉన్న జూనియర్ కాలేజీని వెంటనే అప్గ్రేడ్ చేయించాలని కోరుతున్నాను ప్రజల నుంచి ఎటువంటి సహాయం కావాలన్నా ప్రజలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని మనవిచేస్తున్నాను. ఈ సమాజంలో

మార్పు తీసుకొనిరావడానికి హెచ్చు అవకాశాలు కల్పిస్తున్నాము. బలహీన వర్గాలకు పాడిపశువులు కొనుక్కోనడానికి సహాయం చేశాము వారు పాలు విక్రయించుకోనడానికి అక్కడ ఒక పాల శీతల కేంద్రం అవసరమని నేను భావిస్తున్నాను. అక్కడ ఒక కేంద్రాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి. చక్రధరరావు :— (నిజామాబాద్) అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని నేను అభినందిస్తున్నాను, అందులో 16 సూత్రాలు ఉన్నాయి వాటిని అభినందిస్తున్నాను. నా జిల్లాలో ఉన్నటువంటి నిజామ్‌సాగర్ అభివృద్ధి, సింగూర్ ప్రాజక్టు రిజర్వాయర్‌ను ప్రారంభించినందుకు ముఖ్యమంత్రిగారికి నా అభివందనములు తెలుపుతున్నాను. ఒక పక్షంవారు మరొక పక్షం వారిని విమర్శించడం సరైనది కాదు దానికి తగినట్లుగా సూచనలు చేస్తే బాగుంటుంది. సూచనలు చేయకుండా కేవలం నిందించడం మాత్రం బాగుండదని మనవిచేస్తున్నాను లెవీ విషయం ఒకటి ఉన్నది. ఒక ప్రక్కరూపాయికి కిలో బియ్యం దొరకాలని అంటూ రెండో ప్రక్క లెవీ ప్రభుత్వం తీసుకోవద్దు అంటే ఎలాగ ఉంటుందో ఆలోచించాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను మద్రాసు, మహారాష్ట్ర, కేరళ, ఒరిస్సా మొదలైన రాష్ట్రాలు ఈనాడు మన ఆంధ్ర ప్రదేశ్ నుంచి బియ్యం కొంటున్నాయి. వారు పదేపదే ధాన్యం కోరడం జరుగుతున్నది. ఇటువంటి సందర్భంలో లెవీ విధానాన్ని మాఫీ చేయాలని అనడం సమంజసం కాదు. మనకు సరైన విధానం లభించాలంటే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ధాన్యం రవాణా మీద ఆక్షేపణ లేకుండా చేయాలి. అప్పుడు యావత్ భారతదేశానికి ఒకే విధంగా ధాన్యం లభిస్తుంది. ఈ వేళ ఇండెక్సు ప్రకారంగా మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలకు ఎంత తేడా ఉందో చూడండి. మహారాష్ట్రతో పోల్చి చూస్తే ఎంతో తేడా ఉంది. ఇంకా తగ్గాలి అంటే ఉత్పత్తి పెరగాలి. దీనికి ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తే ప్రజలకు సామాన్య ధరలకు దొరకడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్ర ఏరియాలో లంబాడీలను, ఎరుకలను షెడ్యూల్డు తెగలుగా గుర్తించడం జరిగింది. నైజాం ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణాలో వారిని డినోటిఫైడ్ ట్రైబ్సుగా గుర్తించడం జరిగింది. అందువల్ల ఆంధ్ర ఏరియాలలో ఉన్న లంబాడీలకు, ఎరుకలకు ఏ సహాయసహకారాలు లభిస్తున్నాయో అవి ఈ రోజున తెలంగాణాలో ఉన్నవారికి లభ్యం కావడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం సరైన విధానంగా పైరవీచేయడం లేదా ? లేక వారిని మనం గుర్తించడంలేదా ? అక్కడ ఉన్న సదుపాయాలు ఇక్కడ వారికి లేకపోవడంవల్ల వారిలో నిరాశ కలుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి చర్య తీసుకొని వారిని షెడ్యూల్డు తెగలుగా గుర్తించాలని మనవిచేస్తున్నాను తరువాత ప్రజలను మోసం చేయడానికి ఖద్దరు వేసుకొంటున్నామని కొంతమంది సభ్యులు విమర్శించారు. మేము ఖద్దరు వేసుకునేది ప్రజలను మోసం చేయడానికి కాదు విదేశీ మోజు వదులుకొని స్వదేశీ వస్తువులను వాడాలని మేము ఖద్దరు వస్త్రాలను వాడుతున్నాము. ఈ రోజున కాంగ్రెసులో ఉన్నా లేక పోయినా చాలామంది ఖద్దరు

వస్త్రాలను వాడుతున్నారు. అందుచేత గౌరవసభ్యులు విమర్శించేప్పుడు కొంత ఆలోచించాలని మనవిచేస్తున్నాను ఈ వేళ గౌరవసభ్యుడు నిజామాబాద్‌లో కలెక్టరేటులో ఉన్న మజీదు దగ్గర అభివృద్ధిచేయకుండా మూత్రశాల నిర్మిస్తున్నారని అన్నారు. నేను అక్కడి శాసనసభ్యుడను. కలెక్టర్ అక్కడ రెవిన్యూ గెస్టుహౌసు చేయటానికి తలపెట్టారు. మూత్రశాల దూరముగా ఉండవచ్చును దేవాలయాలకు, మశీదులకు సమీపమున మూత్రశాలలు ఉంటూనే ఉంటాయి కాబట్టి ఆ విధంగా మతబేధాలు కల్పించటానికి ఆ రకంగా చెప్పటానికి ప్రయత్నం చేయటం తప్పు నాకు మా కలక్టరు గార్కి అన్ని మతాలు ఒకటే నా కాన్‌స్టిట్యూయన్సీలో నేను అన్ని మతాలకు సేవచేస్తున్నాను వారు నాకు చెప్పిఉంటే—వారితో సహకరించిఉండేవాడిని. వెనక బడిన జాతులకు, నిమ్న జాతులకు, డి—నోటిఫైడ్ ట్రయిబ్స్ సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. కార్పొరేషన్ వారి సంక్షేమానికి తోడ్పడుతుందా అన్నది ఆలోచించాలి 1947 లో బ్రిటిష్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇక్కడ హరిజనులను క్రిష్టియన్ మతంలోకి మార్చుకోటానికి వారికి ఆరు మాసాలు సమాజ అభివృద్ధి శిక్షణ ఇచ్చారు ఎట్లా తెల్లబట్టలు వేసుకొని పరిశుభ్రంగా ఉండాలో వారికి శిక్షణఇచ్చి—క్రయిస్తవమతంలో చేర్చుకొన్నారు. ఈనాడు వారు పరిశుభ్రంగా చక్కగా ఉంటున్నారు. కాబట్టి మన ప్రభుత్వం యీ వెనుక బడిన జాతులవారు, నిమ్న జాతులవారు బాగుపడాలి అన్నప్పుడు వారిని పరిశుభ్రంగా ఉంచాలి. వారి ఆర్థిక పరిస్థితి ఏవిధంగా బాగుచేయాలి అన్నది ఆలోచించాలి. నా ఉద్దేశ్యంలో బేధం తెల్లబట్టలు—నల్లబట్టలు, ధనికవర్గము, పేదరికం అనేదే తప్ప—వేరే ఇంకొకటిలేదు. వెనుకబడిన జాతులవారిలో, నిమ్న జాతులవారిలో కలెక్టర్స్ ఉన్నారు, కౌన్సిలర్స్ ఉన్నారు, శాసనసభ్యులు ఉన్నారు, జిల్లాపరిషత్ అధ్యక్షులు ఉన్నారు వారు అభివృద్ధిచెందిన కులాలవారితో కలసి కూర్చుని తినటంలేదా, కలసి ఉండటములేదా? వారి ప్రక్కన నల్లబట్టలు కట్టుకొన్నవారిని కూర్చోనివ్వటంలేదు. కాబట్టి వారిని నల్లబట్టలు నుండి తెల్లబట్టలు కట్టుకొనేటట్లుగా వారిని అభివృద్ధిలోకి తెచ్చేదానికి ప్రయత్నించనంతవరకు మనం వారికొరకు ఎంత డబ్బు ఖర్చుపెట్టినా, ఎన్ని కార్పొరేషన్స్ పెట్టినా లాభం లేదు వారి ఆర్థిక పరిస్థితి బాగుచేయాలి వారి మురికి మార్చటానికి ప్రయత్నం చేయాలి ఈనాడు ఫర్టిలైజర్స్ పరిస్థితిచూస్తే—అది ప్రభుత్వ నింద పడటానికి కారణం అవుతున్నది ఈనాడు ఎగ్రికల్చర్ ఆఫీసర్స్ పెస్టిసైట్స్‌చేసి ఏ విధంగా పంటలు పురుగులనుంచి రక్షించాలి అనేది మర్చిపోయి తమ శ్రద్ధ అంతా ఫర్టిలైజర్స్ మీదనే పెట్టి మొత్తం ప్రణాళికలు తారుమారు చేస్తున్నారు డిస్ట్రిక్ట్ ఫర్టిలైజర్స్ కమిటీ మీటింగ్ జరిగి నపుడు వారు ప్రొసీడింగ్స్ 25 రోజులదాకా ఇవ్వటంలేదు కారణం కాగితం కొరత అంటున్నారు కాగితం కొరత ఎందుకు వచ్చింది? ఆ డిపార్టుమెంటుకు సరిగా కాగితాలు ఎందుకు సప్లయిచేయటంలేదో ప్రభుత్వం ఆలోచించాలి నేను ప్రభుత్వాన్ని నిందించటం కాదు. ప్రభుత్వంలో ఉన్న మెషినరీని చట్టాలను మార్పు చేయలేకపోతే ప్రయోజనం లేదు మంత్రులు ఇచ్చిన ఆదేశాలు సచివాలయంలో సగా అమలు చేయటం జరగదు. మంత్రులు ఇచ్చిన ఆర్డర్స్ క్రింద

దాఖలతో సరిగా సక్రమంగా అమలు జరగవు అవి సక్రమంగా అమలుజరగటానికి సంవత్సరాల తరబడి పడుతున్నది పైన యిచ్చిన ఆదేశాలు ఒక మాదిరిగా ఉంటే అవి యింకా ఇంకోరకంగా అమలుజరుగుతున్నవి. కాబట్టి ప్రభుత్వ మెషినరీ సక్రమంగా ఉండేటట్లు చేయకపోతే—యీ ప్రభుత్వముపై నింద రాకతప్పదని మనవిచేస్తున్నాను. ఈనాడు ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ పెంచి పురపాలక సంఘాలను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ విషయంలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దటానికి సక్రమంగా ఆ టాక్స్ వసూలు చేయటానికి, సక్రమంగా ఆ టాక్స్ కట్టని సినిమాహాల్స్ వారిపై యాక్షన్ తీసుకొనటానికి మునిసిపల్ కమీషనర్స్‌కు అధికారం యివ్వాలి. కేరళ, మద్రాసు రాష్ట్రాలలో పురపాలక సంఘాలలో ఉన్న రోడ్స్ కూడ రాష్ట్రప్రభుత్వం తీసుకొని వాటిని బాగుచేయటానికి ప్రయత్నం చేస్తున్నది. అదేపద్ధతి మన రాష్ట్రంలో కూడ ప్రవేశపెడితే బాగుంటుంది. మన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి రుణము తీసుకొని పురపాలక సంఘాలలో భూగర్భకాలవలు నిర్మించాలనే నిర్ణయం తీసుకొన్నందుకు యీ ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ నాడు పట్టణాలలో పెరుగుతున్న జనాభావల్ల — అక్కడ ఉన్న మురుగు కాలవలవల్ల దోమల బాధ ఎక్కువ అవుతున్నది. దోమల బాధ అరికట్టాలంటే, పురపాలక సంఘాలలో భూగర్భకాలవలు తీయవలసిన అవసరం ఎంతైనా వుంది మన రాష్ట్రంలో కేంద్రప్రభుత్వ శాఖలు ఉన్నవి. టెలిఫోన్ డిపార్ట్‌మెంట్, ఎల్.ఐ.సి. రైల్వేడిపార్ట్‌మెంట్ సెంట్రల్ ఎక్సైజ్—యిటువంటివి వున్నవి. వాటిపైన మన స్టేటు గవర్నమెంట్‌కు కంట్రోలు లేదు ఆ డిపార్ట్‌మెంట్స్ గురించి మన శాసన సభ్యులు ఏమైనా చెబితే, వాటిపైన మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రతించి వారిపైన చర్యలు తీసుకొనేటట్లు చేయాలి. లేకపోతే ఆ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ వారి గుత్తాధిపత్యము చాలా విమర్శనీయంగా వుంది. ఆ డిపార్ట్‌మెంట్స్‌పై మన రాష్ట్రప్రభుత్వంకూడ బాధ్యత వహించాలి. ఈ నాడు డెవలప్‌మెంట్ బోర్డ్స్ పెట్టారు తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డులో నేను సభ్యుడనుకాను జిల్లా డెవలప్‌మెంట్ బోర్డ్సు వున్నవి మా నిజామాబాద్ జిల్లాలో కొన్ని తాలూకాలలో అప్‌లాండ్ ఏరియాస్ వున్నవి. అక్కడ ఇరిగేషన్ స్కీములు లేవు. ఇరిగేషన్ ఫెసిలిటీసు లేవు. కాబట్టి డెవలప్‌మెంట్ ప్లాన్స్ తయారుచేసేటప్పుడు — తాలూకావారీగా కాకుండా, ఫిర్కావారీగా చూసి అభివృద్ధి పథకాలు అమలు జరపాలని కోరుతున్నాను. 72 లో నిజామ్ సాగర్ క్రింద క్లాస్ 4 ఎంప్లాయీస్ ఎవరిని ఎపాయింట్‌మెంట్ చేయకూడదని జి. ఓ. యిచ్చారు. ఇపుడు మళ్ళీ నిజామ్‌సాగర్ అభివృద్ధి జరుగుతున్నది కాబట్టి ఆ జి ఓ ను ఉపసంహరించుకొని, క్లాస్ 4 ఎంప్లాయిస్‌ను ఎపాయింట్ చేయాలి ఇదివరకు ఉద్యోగంచేసి ఆ ఉద్యోగం పోయినవారికి, వారి పిల్లలకు ఆ ఉద్యోగాలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను మనం ప్రాంతీయ విభేధాలు మరిచిపోవాలని, మొత్తం రాష్ట్రమునంతా ఒకటిగా చూడాలని 72 నుండి మనమంతా అంటున్నాము కాని ఎవరికి వారు వారి ప్రాంతాలను మరచిపోవటంలేదు, ఈ నాడు రాయలసీమలో

ఒక సిమెంట్ ఫ్యాక్టరి మంజూరు కావటము, అదిలాబాద్ జిల్లాలో, తాండూరులో పెట్టవలసిన సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయటము జరిగింది. అది చాల శోచనీయమైన విషయము ఇదికూడ ప్రాంతీయవిభేధాలతో ముఖ్యమంత్రి గారిని లెడ్డవున్ చేయటానికి ప్రయత్నం జరుగుతున్నదేమో అనిపించుతున్నది మన పార్లమెంట్ సభ్యులుకూడ కేంద్రంలో మన రాష్ట్ర అభివృద్ధికి పనిచేయాలి. మన రాష్ట్రాభివృద్ధికి వారిపైన కూడ బాధ్యత వుంది మనం సెంటర్ నుండి ఎక్కువ ఎరువులు తెచ్చుకొనటానికి, తెచ్చుకొన్న ఎరువులు సక్రమంగా పంపిణీ జరగటానికి ప్రయత్నం చేయలేకపోతే ప్రభుత్వానికి నింద రాకతప్పదని మనవిచేస్తున్నాను తెలంగాణాలో పట్టణాలలో ఉన్నటువంటి స్కూల్సు ప్రభుత్వాధీనంలో వున్నవి ఆంధ్రలో పట్టణాలలో ఉన్న స్కూల్సు పురపాలక సంఘాల ఆధీనంలో వున్నవి మా నిజామాబాద్ పట్టణంలో 16 స్కూల్సు షిఫ్టు సిస్టములో నడుస్తున్నవి. వాటికి బిల్డింగ్స్ కావాలి. మా కాలేజి బిల్డింగ్స్‌కు ఫస్ట్ ఫ్లోర్ కావలసి వున్నది. అందుకు ప్రభుత్వం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తగు విధంగా సహాయం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —రేపు ఉదయం 8-30 గం.వరకు సభను వాయిదా వేయడమైనది

The House then adjourned, to meet again at 8-30 a.m on Friday, the 31 st January, 1975.